


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
మంగళవారం | 26 ఆగస్టు 2025 | పేజీలు 8





- అట్టహాసంగా ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం
- ఒంగోలుకు తరలొచ్చిన టిడిపి, జనసేన ఎమ్మెల్యేలు, కూటమి ముఖ్యనేతలు
- జెసి, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రమాణ స్వీకారం
- కూటమి నేతలు, జనసైనికులతో కిక్కిరిసిన ఏ1 సభా ప్రాంగణం
- 'ఒడా' కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరణ
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి గొట్టిపాటి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, ముత్తుముల, ఉగ్ర, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, జనసేన ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు గొట్టిపాటి లక్ష్మీ, ఎరిక్షన్‌బాబు
- అందరివాడు షేక్ రియాజ్: ఎంపి మాగుంట
- కూటమి ధర్మాన్ని పాటిస్తాం, రియాజ్‌కు అండగా ఉంటాం: ఎమ్మెల్యే దామచర్ల
- పదవికి వన్నె తెస్తా: ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్

# షేక్ రియాజ్ అను నేను..

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం నగరంలోని ఏ1 కన్వేన్షన్ హాల్లో ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. ఈ ప్రమాణస్వీకారానికి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కాకినాడ జనసేన శాసనసభ్యులు పంతం నానాజీ, యలమంచిలి జనసేన శాసనసభ్యులు సుందరపు విజయ్‌కుమార్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఒంగోలు నగర మేయర్



గంగాడ సుజాత, 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ సీతారామయ్య, దర్శి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, ఏపిఎంఐడిసి ఛైర్మన్ చర్లపల్లి శ్రీనివాస్, గుంటూరు జనసేన ఇంచార్జ్ గాదె వెంకటేశ్వర రావు, ఒంగోలు జనసేన నాయకులు కంది రవి శంకర్, జనసేన నాయకులు కిరణ్ రాయల్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై రియాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఒడా ఛైర్మన్‌గా షేక్ రియాజ్ ప్రమాణ స్వీకారం చేశారు. సాయంత్రం సమయాన ఒడా కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే దామచర్లతో ప్రజాప్రతినిధుల సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు సభను

మిగతా 8లో

# చవితి మండపాలకు ఉచిత విద్యుత్తు

## రూ.25 కోట్లు కేటాయించిన ప్రభుత్వం: మంత్రి గొట్టిపాటి రవికుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వినాయక చవితి ఉత్సవాల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయనున్నట్టు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలియజేశారు. సోమవారం ఒంగోలు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. మొత్తం 15 వేల ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 25 కోట్లు కేటాయించిందని వివరించారు.



ప్రజల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా

మిగతా 6లో



తిరుమలలోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఉదయం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి దర్శించుకున్నారు.

## క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే

# కార్యకర్తలకే పెద్దపీట

### బాపట్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రులు గొట్టిపాటి, అనగాని, ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయకుడు ఆదేశాల మేరకు సోమవారం బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ పరిశీలకులతో కలిసి పార్లమెంట్ కమిటీ, అనుబంధ కమిటీ, సాధికార కమిటీల నుంచి

మిగతా 6లో







సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## జాతీయస్థాయి వాటర్ ఫెస్టివల్‌లో ద్వితీయ స్థానం కైవసం



నగరం, మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో తృతీయ బిసిఏ చదువుతున్న విద్యార్థి నాగిడి గాయత్రి జమ్మూ అండ్ కాశ్మీర్‌లో నిర్వహించిన ఖేలో ఇండియా (వాటర్ ఫెస్టివల్) జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి కళాశాల గౌరవాన్ని నిలిపారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. ఈ నెల 21-23 తేదీల్లో నిర్వహించిన వాటర్ ఫెస్టివల్‌లో ఆమె కళాశాల నుంచి పాల్గొని జాతీయ స్థాయిలో కళాశాలకు గుర్తింపు తేవటం సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అన్నారు. గాయత్రి మరిన్ని ఉన్నత స్థానాలు సాధించాలని వారు అభినందించారు. కళాశాల సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, పిజికల్ డైరెక్టర్ వి. సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



## సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ అవిరల కృషి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: నియోజకవర్గాలలోని ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ అవిరాల కృషి చేస్తున్నదని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ తెలిపారు. సోమవారం కేంద్ర జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నాయకులు స్వీకరించారు.ఈ సందర్భంగా అనూరాధ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల నుంచి పలు సమస్యలపై ప్రజలు దాఖలు చేసిన అర్జీలను స్వీకరించటం జరిగిందన్నారు.వచ్చిన అర్జీలను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులకు అందించి ఆ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు జరిగే విధంగా కృషి చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, గుంటూరు లీగల్ సెల్ నరసింహారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారంలో భాగంగా ఒక పేద కుటుంబానికి 10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షుడు శివాజీ రాజు ,తూనుగుంట్ల రామ్మోహన్ రావు అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యము ,నిత్యవసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుమెత్స చిన్న, పెనుమెత్స దేవేందర్ రాజు, తిరువీధుల రవికుమార్ ,వానపాల శ్రీనివాసరాజు, నరేష్, నక్క రమేష్ పాల్గొన్నారు.

## ఐటిఐ కోర్సులకు దరఖాస్తు చేసుకోండి



రేపల్లె మేజర్ న్యూస్: శారద ఐటిఐ రేపల్లె నందు మూడవ దశ అడ్మిషన్ల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని శారద ఐ టి ఐ కళాశాల కరస్పాండెంట్ బడుగు వెంకట నారాయణ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్స్ మన్ సివిల్ డీజిల్ మెకానిక్ కోర్సులు నందు అడ్మిషన్లు జరుగుచున్నవి. ది 26.08.2025వ తేది మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఈ అడ్మిషన్ల ప్రక్రియ మూడో దశ పూర్తవుతుందన్నారు. ఐటిఐ లో చేరదలుచుకున్న అభ్యర్థులు వెంటనే శారద ఐటిఐ ప్రిన్సిపల్ వారిని సంప్రదించగలరని కోరారు. ప్రభుత్వ ఫీజుల తో ఐటిఐ అడ్మిషన్ పొందవచ్చును అన్నారు. అర్హత గల ప్రతి విద్యార్థికి కులంతో సంబంధం లేకుండా స్కాలర్షిప్ సౌకర్యం కలదు. బాలికలు కూడా ఐటిఐ చదవవచ్చు అని సూచించారు. పదవ తరగతి అర్హతతో ఐటిఐ అడ్మిషన్లు పొందవచ్చును. వివరములకు బడుగు వెంకటనారాయణ, కరస్పాండెంట్, శారద ఐటిఐ, ఫోన్.9849808924 వారిని సంప్రదించగలరని తెలిపారు.

# సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం: ఎమ్మెల్యే ఆనందబాబు



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి పేద వర్గాలకు వరం లాంటిదని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.సోమవారం ఎమ్మెల్యే ఆయన క్యాంపు కార్యాలయంలో చుండూరు మండలం గ్రామాలలోని పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలం వలివేరు గ్రామానికి చెందిన నలుగురు,యడ్లపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు,దుండిపాలెం గ్రామానికి చెందిన ఒకరు అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్సలు చేయించుకున్నారన్నారు.చికిత్సల కోసం అయిన బిల్లులను కార్యాలయం పంపార న్నారు.రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం కార్యాలయానికి పంపించడం జరిగిరన్నారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో వలివేరు గ్రామంకు చెందిన పట్టెంశెట్టి లోకేంద్ర కు రూ 1,01,861లు,వలివేటి శాంతకుమారికి రూ 41,084 లు,షేక్ మొహిద్దీన్ బాషాకు రూ 40,000 లు, పచారి శ్రీనివాసరావు కు రూ 25,000 లు, యడ్లపల్లి గ్రామంకు చెందినముసు నూరు శివరామ ప్రసాద్‌కు రూ 1,18, 881లు, గోగినేని దీప్ చందు కు రూ 69, 228 లు, దుండిపాలెం గ్రామంకు చెందిన కూరపాటి బాలస్వామి కి రూ 21,229 లు,మొత్తం రూ 4,17,319 లు మంజూరు చేసి ఉన్నారన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో వారికి వారి కుటుంబ సభ్యులకు సోమ వారం అందించినట్లు మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు తెలిపారు.

## మా పొలం మాకిప్పించండి ప్లీజ్..



రేపల్లె, మేజర్‌న్యూస్: మా పొలం మాకిప్పించండి ప్లీజ్ ... అంటూ మండలంలోని ఊలుపాలెం గ్రామానికి చెందిన దంపతులు బాపట్ల జిల్లాఎస్పీ తుషార్ డూడికి పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన పెనుమూడి హరీష్ బాబు పొన్నూరు శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి వారి దేవస్థానానికి చెందిన మాగాణి భూమి (సర్వే నంబర్లు 308/5, 6, 7, 8) లోని 3.07 ఎకరాలను 2019 నుండి కౌలుకు తీసుకుని, సాగు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ప్రస్తుతం 2023 నుండి 2026 వరకు అతని పేరిట కౌలు ఒప్పందం కొనసాగుతోంది. ఇదే విషయాన్ని దేవాదాయ శాఖ అధికారులు కూడా ధృవీకరించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభంలో సదరు భూమిని దుక్కి దున్నించుకున్నాడు. అయితే సొంత తండ్రి పెనుమూడి మాణిక్యారావు, సోదరులు ప్రేమచంద్, రవీంద్రబాబు, చిరంజీవి, నరేష్ భాగ్యరాజు సదరు దేవదాయ శాఖ కౌలు భూమిని దౌర్జన్య చేసి ఆక్రమించారు. ఈ విషయంపై రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయాడు. గ్రామ పెద్దలతో అతనికి జరుగుతున్న అన్యాయం గురించి చెప్పినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. దేవాదాయ శాఖ తనకు ఇచ్చిన సర్వహక్కులను విస్మరించి, నా కుటుంబ సభ్యులు ఓ గ్రామస్థాయి నాయకుని సహకారంతో తనను భూమిలోనికి వెళ్లకుండా అడ్డుకుంటూ పొలంలోకి దిగితే అంతమొందిస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన చెందారు. తాను కౌలుకు తీసుకున్న మాగాణి భూమిని అక్రమంగా ఆక్రమించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని కోరారు.

## ఉచితంగా అంకుర గణపతి విగ్రహాలు పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రెవెన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం అంకుర గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ నినాదంతో రసాయనిక రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి కాలుష్యకారకాలతో తయారు చేసిన గణపతి విగ్రహాలను ఉపయోగించవద్దన్నారు. నీటితో వెంటనే కలిసిపోయే స్వచ్ఛమైన మట్టి మొక్కలు నాటుకునేలా ఓ విత్తనంతో తయారు చేసిన అంకుర గణపతి ప్రతిమలను ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సూచనల మేరకు అంకుర గణపతులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మ తేజ, ఇసుకపల్లి ప్రాదేశిక సహకార సంస్థ చైర్మన్ కనగాల వెంకటేశ్వర్లరావు(బాపయ్య) టిడిపి నాయకులు జి.వి.నాగేశ్వర రావు,కార్యాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,77,735లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,77,735 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈసందర్భంగా పూజాటికెట్లు ద్వారా 62,860 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 22,620 శాశ్వత అన్నదాన పథకానికి 56,223 దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి 25,000 పంచామృత అభిషేకం విరాళం 11,032 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి ప్రకాశంజిల్లా కంభం వాస్తవ్యులు చిత్తలూరి రామయ్య, రాజ్యలక్ష్మి దంపతులు 25,000 రూపాయలు నగదును దేవస్థానం ధర్మకర్త కె.చినఆదినారాయణ సమక్షంలో అందజేసినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం మహాప్రాకారం నిర్మాణం పలు అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించ నున్నట్లు దేవస్థానం అభివృద్ధి పనులకు దాతలు సహకరించాలని ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## బార్, రెస్టారెంట్లకు దరఖాస్తులు

రేపల్లె, మేజర్‌న్యూస్: రెస్టారెంట్ బార్ పాలసీ పై అవగాహన రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్స్ లపై అశ వాహులకు అవగాహన కల్పిస్తున్నారు ప్రోహిబేషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయ తెలిపారు. సోమవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆశావాహులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బార్ పాలసీ (2025-2028)రెస్టారెంట్ బార్ ల నూతన ప్రభుత్వ విధానాలను అందరికి వివరించి లాటరీ పద్ధతి ద్వారా అంతా పారదర్శకంగా నిర్వహిస్తామని ప్రతి ఒక్కరు బార్ పాలసీపై అవగాహన కలిగి దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ప్రతి ఒక్కరిని రెస్టారెంట్ బార్ ల కొరకు అప్లికేషను వేయు దిశగా ప్రోత్సహించారు.ఏ 4 షాపు, రియల్ ఎస్టేట్, రెస్టారంట్ ల నిర్వాహకులుతో ఆసక్తి పరులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో రేపల్లె ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ దివాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల గోదాములో తనిఖీలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలోని సోమశేఖర్ ఫర్టిలైజర్స్ లో విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ౦ ఫారం లేని,ఇన్క్లూజన్ కాని 5.98 మెట్రిక్ టన్నుల, రూ.35446 ల విలువైన ఎరువులను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఎవరూ కూడా ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులు విక్రయించటానికి వీలు లేదని స్పష్టం చేశారు. అలా చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మ రెడ్డి, విజిలెన్స్ ఏఓ సిహెచ్ ఆదినారాయణ,సి.ఐ కె.చంద్రశేఖర్ తనిఖీలు నిర్వహించారు.

## హెచ్ఐవి అంటు వ్యాధి కాదు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో హెచ్ఐవిపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ 'హెచ్ఐవి వ్యాధి అంటు వ్యాధి కాదని భయపడాల్సిన పనిలేదని అవగాహనతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించవచ్చు' అని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీనివాసరావు, రోస్ సంస్థ ప్రతినిధులు, లింగయ్య, రమణయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

# ప్రజల అర్జీలకు శాశ్వత పరిష్కారం: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కారంపై సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో త్వరితగతిన పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, పార్ధసారధి, కుమార్, జాన్సన్‌లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రీవెన్స్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ప్రత్యేకంగా ఈ కార్యక్రమంపై సమీక్షిస్తున్నట్లు తెలిపారు. పిజిఆర్ఎస్ లో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆడిట్ టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆడిట్‌లో పెండింగ్ లేకుండా చూడాలన్నారు. పరిష్కారంలో భాగంగా సరైన ఎండార్స్మెంట్ ఇచ్చారా లేదా ఆడిట్ టీం పరిశీలన చేయడం జరుగుతుందని, ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తున్నందున అర్జీదారులతో అధికారులు మర్యాదపూర్వకంగా మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా సకాలంలో పరిష్కరించేలా అధికారులు శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను ఈపిటిఎస్ వెబ్ సైట్‌లో ప్రతి రోజు అప్‌లోడ్ చేయాలని, ఈ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా కవి ఎన్నిక సతీమణి విజయమ్మకు ఘన నివాళులు



చీమకుర్తి, మేజరన్యూస్: పట్టణంలో ప్రజాకవి, ప్రజా ఉద్యమ నాయకుడు పిన్నిక శ్రీనివాసరావు సతీమణి శ్రీమతి కీ.శే.పిన్నిక విజయమ్మ సంతాప సభ కార్యక్రమం జరిగింది. సభాధ్యక్షులుగా అణగారిన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముందుగా నాయకులు ఆమె చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఈ సమాజంలో బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను కవితలు ద్వారా చైతన్య పరుస్తూ నిరంతరం పేద ప్రజల ప్రగతి కోసం,పేద ప్రజల సమస్యల కోసం కృషి చేస్తున్న జాతి కవి పిన్నిక శ్రీనివాసరావుకి వారి సతీమణి లేకపోవడం ఎవరు తీర్చలేని లోటు అని, మేమున్నామని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని సభలో మాట్లాడిన నాయకులు, మాజీ ఏయమ్‌సి చైర్మన్ డాక్టర్ మారం వెంకా రెడ్డి,ప్రముఖ వైద్యులు బి జవహర్, చీమకుర్తి జడ్‌పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యం.యన్. మోహన్ కుమార్ ధర్మ,కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దుడ్డు వెంకటరావు, అల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరం జ్యోతికాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షైక్ షైదా,సంతనూతలపాడు కాంగ్రెస్ ఇంచార్జి పసుమర్తి సుధాకర్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కన్వీనర్ తోరటి ఆనంద్ మాదిగ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు చుండూరు రంగారావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రం,గిరిజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం, ఖాదర్ బాషా ఆశ్రమం వ్యవస్థాపకులు షైక్ ఖాదర్ బాషా, కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య మాదిగ, పద్మశాలి యా సంఘం నాయకులు చింతక్రింది అశోక్ కుమార్, చీమకుర్తి మున్సిపాలిటీ కమీషనర్ రామకృష్ణయ్య, చింతలపాలెం యలమందబాబు, జనసేన నాయకులు పోకూరి రామకృష్ణ రెడ్డి, తెల్ల మేకలగాంధీ, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కొత్రపు రాఘవ రావు, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కందిమల్ల గంగాధర్, మంచి పుస్తకం చావాలా సుధాకర్,సిపిఎం నాయకులు కాలం సుబ్బారావు, బంధు మిత్రులు పాల్గొని ఘన నివాళులర్పించారు.



## శిబిరంలో ఉచిత పరికరాల అందజేత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ అవసరాల గల పిల్లలకు ఉచిత ఉపకరణములు అందించేందుకు నిర్ధారణ పరీక్ష శిబిరానికి 80 మంది హాజరయ్యారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉన్నత అధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఐఈ కోర్డినేటర్ నాగేంద్ర నాయక్ ఈ సందర్భంగా మాట్లాడూతూ ఆరు మండల నుంచి 1-18 సంవత్సరాల లోపు వయసు గల విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారని వివరించారు. వారికి వైకల్య నిర్ధారణ పరీక్షలు చేశామన్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలకు తగ్గట్టుగా ఉచితంగా పరికరాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారులు ఎన్.అశ్విని కుమార్, పి.నాగభూషణ రెడ్డి, ఆరు మండలల ఐఈఆర్‌టి శిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డి.ఎస్.సి, పి.జి.టిలో కొలలపూడి యువకుడికి ఫస్ట్ ర్యాంక్



మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో కొలలపూడికి చెందిన అమరేసం శ్రీనివాసరావు పి.జి.టి బొటనీలో జిల్లాలో 77 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. అదేవిధంగా స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో అల్లరి శ్రీనివాసరావు 78.09 మార్కులతో 21వ ర్యాంక్ సాధించారు.సింహాద్రి భారతి సోషల్లో 72.85 మార్కులతో 75వ ర్యాంక్ బి.సి మహిళా విభాగంలో సాధించారు.ప్రస్తుతం వీరు ముగ్గురు ప్రైవేటు స్కూల్, కాలేజీలలో పనిచేస్తున్నారు. దశాబ్ద కాలంగా ఉపాధ్యాయ పోస్ట్ కొరకు కష్టపడి చదివినట్లు తెలిపారు. నిరుద్యోగులకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఆదుకోవటం పట్ల వారు హర్షం తెలిపారు. కొలలపూడి గ్రామంలో ముగ్గురు ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఏఎంసి చైర్మన్ యాదవ రమా శ్రీనివాస్‌కు ఘన సన్మానం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలానికి తొలిసారి విచ్చేసిన కనిగిరి ఏఎంసీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాస్‌ను మండల టిడిపి నాయకులు, వ్యవసాయ అధికారులు జైనులుద్దీన్ పలు శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ మా మండల అభివృద్ధికి రమా శ్రీనివాస్ కీలకంగా మారతారని ముఖ్యంగా రైతుల సమస్యల పరిష్కారంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతారని విశ్వాసం వ్యక్తమవుతోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి మాజీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి ఏంసి డైరెక్టర్ కూడలి రోశయ్య, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, కోటపాటి శేషయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, గాయం కృష్ణారెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సు ధ్యేయంగా సొసైటీలు పని చేయాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రతి రైతు సంక్షేమం కొరకు సొసైటీలు పనిచేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య అన్నారు. కొలలపూడిలో సోమవారం సొసైటీ అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అధ్యక్షత వహించారు.సొసైటీల ద్వారా రైతులకు రుణాలు, ఎరువులు, పురుగుమందులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రబీలో 2 వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న వేస్తారని అప్పటికి ఎరువులు పుష్కలంగా అందిస్తామని తెలిపారు. క్రాఫ్ నమోదు చేసికుంటే ఇన్సూరెన్స్,అమ్మకానికి అనుమతులు ఉంటాయని, ప్రతి పంటను క్రాఫ్ నమోదుచేసుకోవలని తెలిపారు. పార్టీలకు అతీతంగా రైతులకు రుణాలు మంజూరు చేయాలని సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ తెలిపారు. రైతు అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానని అధ్యక్షుడు తాటి నాగార్జున తెలిపారు. అధ్యక్షుడుగా నాగార్జున, సభ్యులుగా యడవల్లి ఆదినారాయణ, మెట్టెల నాగేశ్వరరావులతో సొసైటీ సిబ్బంది సైదులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఫీల్డ్ ఆఫీసర్ ఏల్చురి శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, కండిమల్ల కొండలరావు, వసంతరావు, చిన్న, వెంగమాంబ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఎస్సై అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో జరుగునున్న వినాయక చవితి పర్వదిన వేడుకలు సందర్భంగా గణపతి మండపాలు ఏర్పాటు చేసుకునే వారికి సోమవారం ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ మండపాలు వద్ద మత్తు పానీయాలు సేవించరాదని, సేవించి ఉత్సవంలో పాల్గొనరాదని తెలిపారు. మండపాలు వద్ద డిజె సౌండ్ తక్కువగా ఉపయోగించాలని, రాత్రి సమయములో మండపం వద్ద కమిటీ సభ్యులు ఒక్కరేనా గణపతి బొమ్మ దగ్గర జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. రాజకీయ ప్రసంగాలు, ఇతర మతాల వారిని రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయరాదని, అసభ్య నృత్యాలు ప్రదర్శించరాదని తెలిపారు. కనీసం రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జనం రోజున మత్తు పనేలు సేవించి పాల్గొనరాదని తెలిపారు, గణపతి బొమ్మను సైడ్ కాలువల మీద, విద్యుత్ స్తంభాల దగ్గర ఏర్పాటు చేయలేదని తెలిపారు, కమిటీ సభ్యులలో గొడవలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. నిమజ్జనం రోజున పోలీసు వారి అనుమతి మేరకు నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని, రూట్ మార్చరాదని ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## నేడు దివ్యాంగ విద్యార్థులకు ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్ష

కనిగిరి, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం 9 గంటలకు 6 నుండి 18 సంవత్సరముల వయసు కలిగినటువంటి అన్ని రకముల దివ్యాంగ విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత వైద్య నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారులు డి.వి.సుబ్బారావు, యు.వి.నారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు మండలాలకు సంబంధించిన విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యి వైద్య నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ అనంతరం వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, రోలేటర్స్, క్యాలిబర్స్ వంటి పరికరాలు ఇవ్వడం జరువుతుందన్నారు. శిబిరానికి వచ్చే విద్యార్థులు సదరం సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డు, యుడిఐడి కార్డు, కుల ధ్రువీకరణపత్రం 2 పాస్‌ఫోటోలు వెంట తీసుకురావాలన్నారు. వివరాలకు 9849345654నంబర్‌ను సంప్రదించాలని తెలియజేశారు.

సూర్య
www.suryaa.com



# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలి



సూర్య ప్రతినిధి బాపట్ల: ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 190 వినతులు అందాయని, పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టడాలు నిర్మించిన వాటిని జెసిబి లతో కూల్చివేయాలని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బాపట్ల,డి ఎల్ డి వో కు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. వార్తా పత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తల పై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. స్వామిత్వ సర్వే పురోగతిపై ఎంపీడీవోలతో ఆయన సమీక్షించారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ పనులపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ పై వీక్షణ సమావేశం నిర్వహిస్తారని, అందుకు సంబంధించి సంబంధిత అధికారులందరూ నివేదికలతో వీక్షణ సమావేశమునకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. పి4 కార్యక్రమంలో నీడ్ బేస్ట్ సర్వేను 100% పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. గ్రామాలలో, మండలాలలో, పట్టణాలలో అధిక సంతానంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు కుటుంబ నియంత్రణ పై అవగాహన కల్పించి ఆడవారికి మగవారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకొనుటకు ప్రోత్సహించి, ఆపరేషన్లు చేసిన డాక్టర్లకు, ఏఎన్ఎం లకు ప్రోత్సాహక నగదు చెక్కులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అందజేశారు. ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్,డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు, డి ఎల్ డి వో లు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారి సంబరాలు





నిజాంపట్నం, మేజర్ న్యూస్: నిజాంపట్నం వనదేవత శ్రీ కనకదుర్గమ్మ తల్లి అమ్మవారి సంబరాలు మండల కేంద్రం నిజాం పట్నంలో గత రెండు రోజుల నుండి ఆది , సోమవారాల్లో భక్తులు అమ్మవారి దేవస్థానం వద్ద అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం గ్రామంలో దర్శనమిచ్చిన అమ్మవారు సోమవారం భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. వేలాదిమంది భక్తులు పాల్గొని కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.




## రాష్ట్రస్థాయి యోగాలో మూడోస్థానం సాధించిన కొల్లూరు వాస్తవ్యులు

కొల్లూరు, మేజర్‌న్యూస్:యోగాలో కొల్లూరు వాస్తవ్యులు అయిన గాజుల తరిణి నాగ ప్రియ, మరియు తాడేపల్లి భవ్య. ఇరువురు,ప్రత్తిపాడు ,వెస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన 6వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025 లో సీనియర్ ఉమెన్స్ కేటగిరీలో ఆర్టిస్టిక్ పెయిర్ విభాగంలో 3వ స్థానం సాధించారు. గాజుల తరిణి నాగ ప్రియ సీనియర్ ఉమెన్ కేటగిరీలో ఆర్టిస్టిక్ సోలో విభాగంలో 5వ స్థానం సాధించారు.అందుకు గాను ఏ.రాధిక ప్రెసిడెంట్, వై ఎస్ ఏ పి పి.ప్రేమ్ కుమార్ జనరల్ సెక్రటరీ, రామకృష్ణ హానరరీ ప్రెసిడెంట్ వారి చేతుల మీదుగా అవార్డును మరియు ప్రశంసా పత్రము అందుకున్నారు.



## శ్రీ లింగోద్భవ స్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో గల శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానానికి 9 మంది సభ్యులతో ధర్మకర్తల మండలి నియామకపు ఉత్తర్వులు ఆ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు సోమవారం దేవస్థానంలో బాపట్ల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం గోపి ఆధ్వర్యంలో సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. పరిమి రామకృష్ణ సాయిబాబు, కొత్తమాసు ధనలక్ష్మి, చెట్టుపల్లి సంపూర్ణ, బాడుగుల రాజ్యలక్ష్మి, దొప్పలపూడి ఉషారాణి, ఉండవల్లి శ్రీమన్నారాయణ, పొట్లూరి వాణి, ఉయ్యూరి వెంకటేశ్వరరావు, బుడ్డ నాగరాజు ఎక్స్ అఫీషియో మెంబర్ గా దండిభట్ల వెంకటసుబ్బయ్య ప్రమాణం స్వీకారం చేయగా వీరందరూ కలిసి పరిమి రామకృష్ణ సాయిబాబును ధర్మకర్తల మండలి చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడటం జరిగిందని బాపట్ల డివిజన్ ఇన్స్పెక్టర్ గోపి తెలియపరిచారని కార్యక్రమానికి ఆలయ అర్చక స్వాములు, అభిమానులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారని దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## అర్హత గల లబ్ధిదారులు అధైర్యపడవద్దు: కలెక్టర్




సూర్య ప్రతినిధి బాపట్ల: దివ్యాంగుల పెన్షన్ విషయంలో అర్హత గల లబ్ధిదారులు ఎవరూ కూడా అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.సోమవారం, స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా వికలాంగుల పెన్షన్ పై దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దివ్యాంగుల పింఛన్లను నిజమైన లబ్ధిదారులు కాకుండా అర్హత లేని వారు కూడా పొందుతున్నారనే ఉద్దేశంతో, రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సర్టిఫికెట్లలోని శాతంపై, దివ్యాంగుల స్థితి పై పునః పరిశీలన చేపట్టడమైనదని ఆయన తెలిపారు. ఈ సందర్భంలో దివ్యాంగులకు పింఛను నిలుపుదల చేయకుండా నిరంతరంగా అందజేయడం జరుగుతుందని, సర్టిఫికెట్ల పునఃపరిశీలనకు ఒక తేదీని కేటాయించి, ఆ తేదీని దివ్యాంగులకు తెలియజేస్తారని ఆయన తెలిపారు. కేటాయించిన తేదీలలో పునః పరిశీలన కేంద్రాలకు వెళ్లి డాక్టర్లచే పరీక్ష చేయించుకోవాలని, పునః పరిశీలనలో అర్హులకు మాత్రమే పెన్షన్ అందజేయడం జరుగుతుందని, అర్హత లేని వారికి పెన్షన్ నిలుపుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలి



సూర్య ప్రతినిధి బాపట్ల: అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయానికు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 58 ఫిర్యాదులు నమోదయాయని తెలిపారు. సిసిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్ పి.జి.ఆర్.ఎస్ సెల్ సీఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఒడా చైర్మన్ షేక్ రియాజ్‌కి జనసేన నేతలు అభినందనలు



చీరాల, మేజర్‌న్యూస్: ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌కి చీరాల నియోజకవర్గ జనసేన నాయకులు అభినందనలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా షేక్ రియాజ్ బాధ్యతలు స్వీకరించడం చీరాల పరిసర ప్రాంతాల అభివృద్ధికి మేలునిచ్చే అవకాశమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పట్టణ ప్రాంత సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగవంతం దిశగా చైర్మన్ చర్యలు తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, వేటపాలెం మండల అధ్యక్షుడు దుగ్గిరాల మార్కండేయులు, సెంట్రల్ ఆంధ్ర జోన్ కమిటీ సభ్యులు తోట రాజ్ కుమార్, ఎరిచర్ల అశోక్ కుమార్ కడలి లక్ష్మణ్, ఏరియా హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి, కనపర్తి రామారావు, లక్కాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిక్కి గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ హరిశారాన్ దేవగన్‌కి జన్మదిన శుభాకాంక్షలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జన్మదిన శుభాకాంక్షలు హరిశారాన్ దేవగన్ చైర్మన్ ఆఫ్ నిక్కి గ్రూప్స్‌కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను. వారు మరిన్ని పుట్టిన రోజులు జరుపు కోవాలని కోరుకు ంటున్నాను. వారికి ఆ భగవంతుడు ఆయు ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని అప్పిశెట్టి ఉదయ్ శంకర్ భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు కోరుకున్నారు.

## మెడికల్ సీటు సాధించిన మహతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ల్యాబ్ టెక్నీషియనుగా పనిచేస్తున్న పట్నం శివనరసింహులు కుమార్తె పట్నంమహతి ఒంగోలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కన్వీనర్ కోటా కింద యంబిబియస్ సీటు సాధించింది. ఇటీవల నీట్ పరీక్షల్లో పట్నంమహతి 491మార్కులు సాధించి ఆలిండియా 62588 ర్యాంకు అదేవిధంగా రాష్ట్రస్థాయి 2090 ర్యాంకు సాధించి ఒంగోలు రిమ్స్ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. మహతి తల్లిదండ్రులు ఇద్దరు వైద్యవృత్తిలో ఉంటూ కుమార్తెను చదివించుకుని మెడికల్ సీటు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



## కవిత జన్మదినం సందర్భంగా పామూరులో చీరల పంపిణీ

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సతీమణి డాక్టర్ ముక్కు కవిత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు సతీమణి మెంటా నాగేశ్వరి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ పాల్గొని చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలపర్తి వెంకటేశ్వర్లు, మెంటా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, ఎన్.నాగేంద్ర చారి, పందిటి హరీష్, షేక్ గౌస్ బాషా, జీవి అరవింద రెడ్డి, కోటిరెడ్డి తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.






# ఘనంగా ముగిసిన సిపిఐ రాష్ట్ర మహాసభలు

## ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలి - మహా సభల్లో జాతీయ, రాష్ట్ర నేతలు పిలుపు - 67 తీర్మానాలు ఏకగ్రీవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు సోమవారం రాత్రితో ముగిశాయి. ఒంగోలులోని ఎస్‌జివి ఎస్ కళ్యాణ మండపంలోని కామ్రేడ్ పూల సుబ్బయ్య సభా ప్రాంగణంలో ఆదివారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభలన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ ప్రారంభించారు. రెండవ రోజు కార్యక్రమాలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె. నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డి.రాజా మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదకర స్థితిలో ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనస్థితిని రాజ్యాంగం స్థానంలో తీసుకువచ్చే ఒదుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఏ రాజకీయ కారణాలతో ఉప రాష్ట్రపతిని తొలగించారో చెప్పాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు వంతున నివేశిత స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలలో అసమ్మతి ఉన్న ప్రతి చోట ఎర్రజెండా అండగా ఉండాలన్నారు. మతోన్మాద మోడీ జపంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు పాలనను గాలికి వదిలి మోడీ జపం చేస్తున్నారన్నారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ మానవాళి ఉన్నంతకాలం కమ్యూనిజం బతికే ఉంటుందన్నారు. కమ్యూనిజం సిద్ధాంతానికి చావు లేదన్నారు. ప్రశ్నించే వాడికి సమాధానం చెప్పేలా ప్రతి కార్యకర్త నిర్మాణాత్మకంగా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే ఉగ్ర సతీమణికి టిడిపి నేతల శుభాకాంక్షలు



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శేషమహల్ ప్రాంగణం సోమవారం సాయంత్రం పండుగ వాతావరణం దాల్చింది. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సతీమణి డాక్టర్ ముక్కు కవిత జన్మదినోత్సవాన్ని టిడిపి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మహిళా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రజా సేవా పయనానికి అండగా నిలిచిన కవిత దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్, పువ్వాడి రామారావు, పాలపర్తి వెంకటేశ్వర్లు, పందిటి హరీష్, షేక్ గౌస్ బాషా, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, జగదాభి రమణమ్మ, మెంటా నరసింహారావు, మన్నం రమణయ్య, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, దేవరపు మల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.


# నిబద్ధతో పనిచేసి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: నూతనంగా ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎన్నికైన ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. డి.ఎస్.సి 2025ద్వారా పదహారు వేలకు పై చిలుకు పోస్ట్ లను,అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి, రిక్రూట్మెంట్ పూర్తి చేసిన ప్రభుత్వానికి ఆంధ్రాప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అభినందనలు తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసి డీఎస్సీ పెట్టకుండా దగా చేసిందని ఆమె విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోని మెగా డీఎస్సీ ప్రకటించి 16,347 కొత్త ఉపాధ్యాయ పోస్టుల ను ఇచ్చి నిరుద్యోగులను ఆదుకున్న ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి నిరుద్యోగ యువత తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికైన సోదర ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి విద్యార్థులకు మంచి భవిష్యత్తుని ఇవ్వాలని డాక్టర్ లక్ష్మి ఆకాంక్షిచారు.

# చైర్మన్ రియాజ్‌ను సన్మానించిన కోటపాటి

## ఒడా కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఘన సత్కారం



పామూరు, మేజర్‌న్యూస్: ఒడా కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు పాల్గొని అభినందించారు. పుష్ప గుచ్ఛం అందించి, శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా కోట పాటి జనార్ధన్‌రావు మాట్లాడుతూ ప్రజలకోసం రియాజ్ చేపట్టిన బాధ్య తలతో ప్రజాసమస్యల పరిష్కారానికి కొత్త వేదిక సిద్ధమవుతుంది. ప్రజా సంక్షేమదిశగా ఆయన కృషి కొనసాగుతుందని కోటపాటి జనార్ధన్‌రావు అన్నారు.

# మట్టి వినాయకులను పూజించాలి

## అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. వినాయక చవితి రోజున రసాయనాలతో కాకుండా మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. ఈదిశగా అవగాహన కల్పించేలా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను, జ్యూట్ సంచులను సోమవారం ఆమె తన కార్యాలయంలో ఆవిష్కరించారు. తమ శాఖ తరపున చేపడుతున్న కార్యక్రమాలను పర్యావరణ ఇంజనీర్ జి.రాఘవ రెడ్డి ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి తమ కార్యాలయం వద్ద 4 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. వీటితోపాటు జ్యూట్ సంచులు, కరపత్రాలను కూడా ప్రజలకు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ జి.వీరభద్రాచారి, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర సెల్స్ కోకన్వీనర్‌గా నిడమానూరి సూర్యకళ్యాణ్‌చక్రవర్తి

**శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు**

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను - కళ్యాణ్ చక్రవర్తి**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ రాష్ట్రవ్యాప్తంగా పదాధికారులను నియమించారు. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తికి కీలకపదవి కట్టబెట్టారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెల్స్‌కి కో - కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సూర్య కళ్యాణ్ చక్ర వర్తికి ప్రకాశం జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలులోని చెన్నకేశవ మాన్యంలో గల వికసిత భారత్ ట్రస్ట్ ఆఫీస్‌కి విచ్చేసిన కార్యకర్తలు, నాయకులు కళ్యాణ్ చక్రవర్తిని భారీ పూలమాలలతో సత్కరించారు. రాష్ట్ర పదాధికారుల లిస్ట్‌లో గత కొన్నేళ్లుగా ప్రకాశం జిల్లా పేరే కనిపించలేదని, అలాంటిది కళ్యాణ్ చక్రవర్తి చేసిన సేవలను గుర్తించి ఈ సారి ప్రకాశం జిల్లాకి చోటు కల్పించారని, అది కూడా కళ్యాణ్ చక్రవర్తికి ఈ పదవి ఇవ్వడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కళ్యాణ్ చక్రవర్తి తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు బీజేపీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీజేపీని రాష్ట్రంలో, జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అందరినీ కలుపుకుంటూ ముందుకు వెళ్తానని, ప్రజల్లో ఉంటూ, వారి సమస్యలు తెలుసుకుని వాటిని తీర్చేందుకు అందరం కలిసి కృషి చేద్దామని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మార్కండేయ అమరసింహ, అశోక్ రెడ్డి, లీగల్ సెక్రటరీ ఆంజనేయులు బొద్దులూరి, యువమోర్చ దామోదర్, జిల్లా సెక్రటరీ విజయ రావు, బాలకోటయ్య, ఒంగోలు మండలం - 5 అధ్యక్షులు గరికపాటి వంశీ కృష్ణ, సత్యవతి, పద అపర్ణ, కోమలరావు జరుగుమిల్లి, రమేశ్, కావూరి వాసు, సీతారామాంజనేయులు, బాలినేని కళ్యాణ్ రెడ్డి దాదాపు 100 మంది బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను - కళ్యాణ్ చక్రవర్తి**

తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు బీజేపీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీజేపీని రాష్ట్రంలో, జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అందరినీ కలుపుకుంటూ ముందుకు వెళ్తానని, ప్రజల్లో ఉంటూ, వారి సమస్యలు తెలుసుకుని వాటిని తీర్చేందుకు అందరం కలిసి కృషి చేద్దామని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## అంతర్ జిల్లా సాఫ్ట్‌బాల్ పోటీలకు ఉమామహేశ్వరపురం విద్యార్థులు ఎంపిక




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అంతర్ జిల్లా సాఫ్ట్ బాల్ సీనియర్ మహిళ జట్టు పోటీలకు ఉమామహేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు హై స్కూల్ హెచ్‌ఎం బి.మాధవి తెలిపారు. ప్రకాశం జిల్లా ఏడుగుండ్లపాడులోని శ్రీహర్షిణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన పోటీలలో ఉమామహేశ్వరపురం హై స్కూల్ బాలికలు 8 మంది ఎంపికయ్యారు. అంతర్ జిల్లా సాఫ్ట్ బాల్ సీనియర్ మహిళా జట్టుకు ఎంపికైన విద్యార్థులు బి. భావన 10వ, బి. కీర్తన 10 వ, బి.భాగ్యశ్రీ 8వ, సిహెచ్. హరిప్రియ 8 వ, ఎన్. ప్రణతి 9 వ, జి. తేజస్విని 9వ, సిహెచ్. మాధురి 9వ, బి.భవాని 7వ బాలికలు ఎంపిక అయ్యారు. అంతర్ జిల్లా సాఫ్ట్ బాల్ సీనియర్ మహిళా జట్టుకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం బి.మాధవి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.తిరుపతి స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఎస్పీని కలసిన ఎన్జీవో సంఘం నేతలు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను ఎన్జీవో సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు కె.శరత్‌బాబు, జిల్లా కార్యదర్శి అర్‌సిహెచ్ కృష్ణా రెడ్డిలు ఈ సందర్భంగా సచివాలయ మహిళా పోలీస్‌ల సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ప్రకాశం జిల్లాలో మహిళా పోలీసుల బదిలీల్లో జరుగుచున్న ఆలస్యం గురించి వివరించారు. ఎస్పీని కలిసిన వారిలో సంఘం ఒంగోలు పట్టణ కార్యదర్శి షేక్ మగ్దుం షరీఫ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. కోటేశ్వరమ్మ, సిహెచ్ శిరీష, మహిళా విభాగం యస్పి కార్యాలయపు, ప్రతినిధి అశ్విని, తదితరులు ఉన్నారు.

## దర్శిలో సైబర్ మాయ

దర్శి, మేజర్‌న్యూస్: సైబర్ నేరగాళ్ల మోసానికి దరిశి పట్టణంలోని పుచ్చలమిట్టకు చెందిన శింగంపల్లి వెంకటనారాయణ అను వ్యక్తి మోసపోయాడు. బాధితుడు తెలిపిన వివరాలు మేరకు దరిశి టౌన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తనకు కలిగిన బ్యాంక్ అకౌంట్ నుండి రూ.20వేలు నగదును ఆన్ లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు ఫింగర్ ప్రిట్‌తో విత్ డ్రా చేసినట్లు తెలిపారు. బాధితుడు విషయం తెలుసుకొని బ్యాంకుకు వెళ్ళి బ్యాంక్ మేనేజర్‌కి కంప్లేట్ చేసి అకౌంట్ లాక్ చేసినట్లు తెలిపారు. బ్యాంకులలో దాచుకున్న నగదుకు సైబర్ నేరగాళ్ల మోసానికి ప్రజలు బలైతే, ఇక బ్యాంకులలో డబ్బులు సేవింగ్ చేయడానికి ప్రజలు భయపడతారని, బ్యాంకు అంటేనే అబధ్రతా బావం ప్రజలకు కలుగుంతుందని బాదితుడు ఆవేదన వ్యక్తం చేసాడు.

## నేడు స్త్రీ శక్తి విజయోత్సవ సభ

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణం లోని చౌటపాలెం రోడ్‌లోని ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణలో దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో దర్శి నియోజక వర్గంలోని మహిళలు అందరితో కలిసి స్త్రీ శక్తి పథకంతో మహిళా సాధికారత విజయోత్సవ సభ జరుగునని మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కూటమి నాయకులు పాల్గొనాలని వెంకటేశ్వర్లు కోరారు.



## క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకే పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి** ప్రతిపాదనలను స్వీకరించడం జరిగిందన్నారు. కమిటీల ఎంపికపై క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించే నాయకుల వివరాలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు. కమిటీల నియామకాలపై పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రతిపాదనలను పార్లమెంట్ పరిశీలకులు అధ్యయనం చేసి అధిష్టానానికి నివేదిస్తామని అన్నారు. అనంతరం కమిటీల ఏర్పాటులో ఎవరికి స్థానం కల్పించాలనే విషయంలో పార్టీ అధిష్టానం తుది నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. పార్టీ కోసం క్రమశిక్షణ, అంకితభావంతో పని చేసే నాయకులకు అధినేత నారా చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గత ప్రభుత్వ హయాంలో పార్టీ కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టి, వేధించినప్పటికీ భయపడకుండా టిడిపి విజయమే ధ్యేయంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో కార్యకర్తల కష్టంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కార్యకర్తలే టీడీపీకి కొండంత బలం అన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర్, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, శాసనమండలి సభ్యులు, చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, వీరంకి వెంకటగురుమూర్తి, మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, నాయకులు పాల్గొన్నారు.




## గోల్డ్ సిల్వర్ మెడల్ సాధించిన గిద్దలూరు విద్యార్థులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: తెలంగాణ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇంటర్ నేషనల్ టోర్నమెంట్‌కు గిద్దలూరు సోట్రోకాన్ గిచిన్ కరాటే ప్రెసిడెంట్ శ్రీనివాస్ వారి స్టూడెంట్స్ మెడల్స్ సాధించారు. 9 సంవత్సరాల విభాగంలో కరాటే ప్రదర్శనలో గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులు, సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులు, పట్టణంలోని పలువురు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## సాగర్ నీటితో చెరువులను నింపాలి: డిఈ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోదేపల్లి మేజర్‌ను ఎంఎస్‌పి డిఈ పూర్ణచంద్రరావు సోమవారం పరిశీలించారు. సాగర్ జలాలను మోదేపల్లి మేజర్‌కు విడుదల చేశారు. మోదేపల్లి మేజర్‌కు సరఫరా చేస్తున్న సాగర్ జలాలతో నూజిల్లపల్లి, శంకరాపురం, పూరిమెట్ల, నాయుడుపాలెం గ్రామాల్లోని చెరువులను నింపాలని ఎన్‌ఎస్పీ లస్కర్లను ఆదేశించారు. మోదేపల్లి మేజర్‌లో నీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, సాగర్ జలాలను వృధా కాకుండా చూడవలసిన బాధ్యత లస్కర్ల ది అని అన్నారు. సాగర్ జలాలను బీడు భూములు, దుక్కి దున్నిన పొలాలకు పెట్టవద్దని రైతులకు సూచించారు. ఆయన వెంట మోదేపల్లి మేజర్ డిసి అధ్యక్షులు కంచుమాటి శ్రీను, జేఈ క్రాంతి కుమార్ ఉన్నారు.



## యూత్ బ్రాండ్ కార్నర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కొత్తపట్నం గ్రామంలో ఈతముక్కల రోడ్డులో కెనరా బ్యాంకు పక్కన శ్రీలక్ష్మి యూత్ బ్రాండ్ కార్నర్ బట్టల షాపును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సోమవారం ప్రారంభించారు. షాపింగ్ మాల్ స్థాయిలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని సామాన్య మానవులకు రేట్లు అనుకూలంగా ఉన్నట్లు దామచర్ల జనార్ధన్ తెలిపారు. చిన్నపిల్లలు మొదలుకొని పెద్దవాళ్ల వరకు అన్ని రకాల దుస్తులు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు పురిని వల్లూరయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు శ్రీరామ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ చాపల వంశీకృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కొత్తపట్నంలో ఇలాంటి వాతావరణంలో షాపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు.

## చవితి మండపాలకు ఉచిత విద్యుత్

**మొదటి పేజీ తరువాయి** మార్చారని, అరకొర సంక్షేమ పథకాలతో ప్రజలను మభ్యపెట్టాలని మాత్రమే ప్రయత్నించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో సంపద సృష్టి పూర్తిగా సున్నా కాగా, కూటమి ప్రభుత్వం మాత్రం సంపద సృష్టించి తద్వారా సంక్షేమాన్ని అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి చూపిందని గుర్తు చేశారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం వాస్తవానికి దగ్గరగా, ఆచరణ సాధ్యమైన హామీలను మాత్రమే ప్రజలకు ఇచ్చి వాటిని అమలు చేస్తోందని స్పష్టం చేశారు. కొందరు అర్హత లేని వారికి కూడా పింఛన్లు అందుతున్నాయన్న ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం సమగ్ర సర్వే చేపట్టినట్లు తెలిపారు. అయితే దానిని వక్రీకరించి వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ సంకల్పం అని మంత్రి రవికుమార్ స్పష్టం చేశారు.

## క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

### బాలికల వసతి గృహం-2, 3 ప్రారంభించిన కలెక్టర్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కృషి చేసి సమాజంలో ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, విద్యార్థులకు సూచించారు. సోమవారం ఉదయం ఒంగోలులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం-2, 3కు సంబంధించి విద్యార్థులను జేడి శీలం పరివర్తన భవనంలోకి షిఫ్ట్ చేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం-2,3 కు సంబంధించి 5 కోట్ల 12 లక్షలు డిఎంఎఫ్ నిధులతో అదనపు గదుల నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా విద్యార్థులను జేడి శీలం పరివర్తన భవనంలోకి మార్చడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో వుంచుకొని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 38 వసతిగృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మరమత్తు పనులు చేపట్టుటకు 13 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే డిఎంఎఫ్ నిధుల నుంచి కూడా 19 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి డిపోలో పరిశుభ్రత కార్యక్రమాలు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఆర్టీసీ డిపో ఆవరణలో విస్తృతంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రకాశం జిల్లా డిపిటి ఓ.సత్యనారాయణ, డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, అధికారులు, గ్యారేజ్ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని డిపో ప్రాంగణం, బస్టాండ్ చుట్టుపక్కల పరిశుభ్రత పనులు చేపట్టారు. చెత్త సేకరణ, చెత్త తొలగింపు నీటి ట్యాంకులు, మరుగుదొడ్ల శుభ్రపరచడం, పిచ్చి చెట్లు తీసివేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్



మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ ప్రయాణికులు ఆరోగ్యకరమైన వాతావరణంలో ప్రయాణించడం మా లక్ష్యమని పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సిబ్బంది మాత్రమే కాకుండా ప్రయాణికులు కూడా చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారేయకుండా సహకరించాలి కోరారు. ఈ పరిశుభ్రత కార్యక్రమాల వలన కనిగిరి డిపో పరిసరాలు మరింత పరిశుభ్రంగా, పచ్చగా, అందంగా మారాతాయని ప్రయాణీకులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను స్థానిక శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగిస్తామని, ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న మున్సిపాలిటీ చైర్మన్, కమిషనర్,శానిటరీ ఇన్స్పెక్టర్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ధన్యవాదములు డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం తెలిపారు.



## జాబ్ మేళాలో 44 మంది ఎంపిక

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాలలోని ప్రసిద్ధ కంపెనీలు హెటరో ల్యాబ్స్, స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్, బజాజ్ అలియాన్స్ లైఫ్ ఇన్సూరెన్స్, టీవీఎస్, రేస్ డైరెక్ట్ సర్వీసెస్, మాస్టర్ మైండ్స్, డీబీఎస్ బ్యాంక్ తదితర సంస్థలు జాబ్ మేళాలో పాల్గొని నియామకాలు చేపట్టాయి. జాబ్ మేళాలో 76 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా వారిలో 44 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ఉషారాణి మాట్లాడుతూ యువత తమ ప్రతిభను సద్వినియోగం చేసుకొని ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఇంకా చాలా మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాలని అభిప్రాయపడ్డారు. ఈ జాబ్ మేళాకు ఏపీఎస్ఎస్డీసీ అధికారులు ఈ శ్రీనివాసాచారి, స్కిల్ హబ్ కోఆర్డినేటర్స్ బెనర్జీ, నదన్, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి: జడ్జి రూపశ్రీ


కనిగిరి, మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవా ధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకో నేటట్లు చూడాలని పోలీస్ వారిని ఆదేశించారు. వాది, ప్రతివాదులకు లోక్ అదాలత్‌పై అవగాహన కలిగించి ఈ జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కేసులను పరిష్కరించుకోనే విధంగా పోలీస్ వారు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూచినపూడి కార్యాలయంలో ఎరువులు పంపిణీ

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలోని ఎరువులు కొరత లేదని అవసరాన్ని బట్టి రైతులు ఎరువులు తీసుకువెళ్లాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఆయన కూచినపూడి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలో ఉన్న ఎరువుల నిల్వలను మరియు రికార్డులను సొసైటీ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు (డివిఆర్) సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ మోతాదు లోఎరువులు వాడి అధిక దిగుబడులు వచ్చేలా వ్యవసాయ పద్ధతులు పాటించాలన్నారు. మరియు రైతులు ఈ క్రాఫ్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రాథమిక



వ్యవసాయ పరపతి సంఘం లేని ప్రాంతాలు పల్లపట్ల, ప్రజ్ఞం, అముదాలపల్లి, బావాజీ పాలెం, గ్రామాలలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూచినపూడి గ్రామ పార్టీ అధ్యక్షులు కేశన ఎల్లారయ్య, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన యాదాల సాయికిరణ్


పామూరు, మేజర్‌న్యూస్: గోపాలపురం గ్రామానికి చెందిన దేవరాజు గట్టు కొండయ్య, రమణమ్మల కుమారుడు సునీల్‌కుమార్, ఆరెకొండ అంకయ్య, తిరుపతమ్మల కుమార్తె లక్ష్మీ ప్రసన్నల వివాహ విందు రిసెప్షన్ సోమవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో పామూరు మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దేవరాజుగట్టు మహీంద్రా, మెంటా నరసింహారావు, అంచూరి వెంకటరెడ్డి, పాలపర్తి రమణయ్య, దేవరాజుగట్టు మల్లికార్జున, దేవరాజుగట్టు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు ఇంచార్జి దద్దాల అండ

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కరెంటు ఆఫీస్ కాలనీకి చెందిన వైసిపి కార్యకర్త షేక్ సద్దాం పక్షవాతం, కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న కనిగిరి వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. సద్దాం కుటుంబ సభ్యులను ఆరా తీసి వారి సమస్యలు తెలుసుకున్న దద్దాల వెంటనే రూ.20వేలు నగదు సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, పామూరు పట్టణ మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కరణ్ ,కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్



రెడ్డి, అంబటి కొండారెడ్డి, షేక్ చాంద్ బాషా, షేక్ నాయబ్ రసూల్, ఇర్రి కృష్ణారెడ్డి, చెనికల శ్రీనివాసులు, శ్రీరామ శ్రీనివాసులు, షేక్ కాలేషా, నాయబ్ రసూల్, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కటికల వెంకటరత్నం, సైకం ఏడుకొండలు రెడ్డి, మర్రి రాజు, రాచకొండ మహేంద్ర, షేక్ నాగూర్ బాషా, పోలేపల్లి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలి: డిఎల్‌డిఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ప్రారంభించిన అబాది మ్యాపింగ్ అనే స్వామిత్వ సర్వే సచివాలయ సిబ్బంది వేగవంతంగా పూర్తిచేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెంగనగుంట గ్రామంలో నిర్వహిస్తున్న స్వామిత్ర సర్వే పరిశీలించారు. ఈ సందర్భంగా డివిఎల్ డిఓ మాట్లాడుతూ పంచాయతీరాజ్ విభాగం గ్రామాల సరిహద్దులను నిర్దేశించేందుకు డ్రోన్ సర్వేయింగ్ సాంకేతికతను ఉపయోగించి గుర్తించి గ్రామాలలో ఇళ్లు కలిగిన గృహయజమానులకు తమ ఇంటికి సంబంధించిన హద్దులు గుర్తించి గృహయజమానులకు ఇంటి హక్కుల రికార్డు ఇస్తున్నట్లు గ్రామాల్లో గృహయజమానులు సహకరించాలని అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి సిబ్బంది గ్రామస్తులకు స్వామిత్ర సర్వేపై అవగాహన కల్పించి త్వరితగతిన పూర్తిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి, పంచాయతీ సర్పంచ్ మద్దిశెట్టి శైలజనరసింహ, పంచాయతీ కార్యదర్శి వాణి, సచివాలయ సర్వేయర్, గ్రామస్తులు ఉన్నారు.



## ఎరువుల దుకాణంలో ఆకస్మిక తనిఖీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో వేటపాలెంలోని ఎరువుల దుకాణాలు రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టారు ఈ సందర్భంలో వేటపాలెం తాసిల్దార్ కే.గోపికృష్ణ అలాగే వ్యవసాయ అధికారి ఎం.సరిత పలు షాపులు రికార్డులు లైసెన్సులు పరిశీలించారు. ప్రతి దుకాణదారుడు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలియజేశారు. రైతులు అవసరమైన అంతవరకు ఎరువులు తీసుకోవాలి. ఎమ్మార్పీ ధరలకే రైతులకు అందచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఇవో ఎం.గోపికృష్ణ, మున్నంగి జస్వంత్ ఇత్రా, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో సమృద్ధిగా ఎరువులు

అద్దంకి మేజర్‌న్యూస్: మండలంలో సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని ప్రైవేట్ డీలర్ల వద్ద 110 టన్నుల యూరియా, 142.5 టన్నుల డిఏపి, 335 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు ఉన్నాయన్నారు. రైతు సేవా కేంద్రాల వద్ద 32 టన్నులు యూరియా, 74 టన్నుల డిఏపి అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.వచ్చే నెలలో మరిన్ని ఎరువులు అందుబాటులో జిల్లాకి వస్తాయని రైతులు అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. అవసరం లేకుండా ఎరువులు నిల్వ చేయడం నేరమని తెలిపారు.వ్యవసాయేతర అవసరాలకు యూరియా అమ్మినా,కొన్నా,నిల్వ చేసిన నేరమని తెలిపారు.

## సెయింట్ ఆన్స్‌లో విద్యార్థులు రక్తదానం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో గల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో సోమవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగము వారి ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీస్ వారి సహకారముతో నిర్వహిస్తున్న ఈ రక్త దాన శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా కె. జగదీశ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని దానములలో కెల్ల రక్తదానం మిన్న. అత్యవసర పరిస్థితుల్లో ఇది ప్రాణదానముతో సమానమని విద్యార్థులకు తెలియ



జేశారు. ఈ రక్త దాన శిబిరమునందు 100 మంది విద్యార్థులు స్వచ్ఛందముగా రక్త దానం చేశారు. ఈ రక్త దానశిబిరములో చీరాల ఏరియా ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి డా కె.నాగి రెడ్డి, వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరమును ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.డి.జ్యోతి స్వరూప్, ఎన్.ఎస్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ టీం తనిఖీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని పెద గంజాం గ్రామంలోని శేషాద్రి ఫర్టిలైజర్, బాలాజీ ఫర్టిలైజర్, గీతికా ఆగ్రోస్, సీడ్స్ ఎరువుల షాపులను స్థానిక తహశీల్దార్ జె.ప్రభాకరరావు, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, ఎఎస్సై విజయభాస్కర్ ఆధ్వర్యంలోని టాస్క్‌ఫోర్స్ టీం సోమవారం తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ టీం ఎరువుల దుకాణాల యాజ మానులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు. రైతులకు ప్రస్తుత పంటలకు అవసరాల నిమిత్తం



మాత్రమే అమ్మకాలు జరపాలన్నారు. దుకాణదారులు ఎక్కువ మొత్తము స్టాక్ వుంచటం, బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరల అమ్మకం చట్టరీ త్యా నేరం అని వాటిని ఉల్లంఘిస్తే వారిపై యెడల తగు చర్యలు తీసుకోబడునని తెలి పారు. ఈ దాడిలో తహశీల్దార్ జె.ప్రభాకర రావు, ఏవో చంద్రశేఖర్, ఎఎస్సై విజయబాస్కర్ పాల్గొన్నారు.







# షేక్ రియాజ్ అను నేను..






మొదటి పేజీ తరువాయి ఉద్దేశించి మాట్లాడారు.

### అందరివాడు షేక్ రియాజ్: ఎంపి మాగుంట

షేక్ రియాజ్ అందరివాడని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఒడాకు నిధుల సమీకరణకు ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ఎంతో కీలకమైన పదవి కూటమిలో భాగస్వామి అయిన జనసేనలో ఉన్న షేక్ రియాజ్‌కు రావడం ఎంతో హర్షణీయం అన్నారు. మాగుంట కుటుంబ రియాజ్‌కు అన్నీ వేళల అండగా ఉంటుందని పేర్కొన్నారు.

### అభివృద్ధిలో ప్రత్యేక మార్క్ చాటాలి: ఎమ్మెల్యే దామచర్ల

అభివృద్దిలో ప్రత్యేక మార్క్ చాటాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ షేక్ రియాజ్‌కు సూచించారు. ఒడా పరిధిలో 5 నియోజకవర్గాలు ఉన్నాయని, ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. టిడిపి అభ్యర్థుల గెలుపునకు కష్టపడి పని చేశారని, కూటమి ధర్మాన్ని ఎక్కడా తూ.చ తప్పకుండా పాటిస్తున్నామని అన్నారు. షేక్ రియాజ్‌కు అన్నీ విధాలుగా తాము అండగా ఉంటామని భరోసాను ఇచ్చారు.







### కష్టానికి దక్కిన గౌరవం: జనసేన ఎమ్మెల్యేలు నానాజీ, విజయ్‌కుమార్, బొమ్మిడి

షేక్ రియాజ్ పడిన కష్టానికి ప్రతిఫలంగా ఒడా ఛైర్మన్ పదవి వరించిందని కాకినాడ జనసేన శాసన సభ్యులు పంతం నానాజీ, యలమంచిలి జనసేన శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్, నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. మెగా కుటుంబానికి ఎంతో ఆత్మీయుడుని వివరించారు. ఎన్ని వడుదుడుకులు వచ్చినప్పటికీ పవన్ కల్యాణ్ వెంటే ఉండీ నేడు జనసేనలో కీలకనేతగా ఎదిగారన్నారు. కష్టపడే మనస్తత్వం ఉన్న షేక్ రియాజ్‌కు ఒడా ఛైర్మన్ పదవి అప్పగించడం చాలా ఆనందంగా ఉందని శుభాకాంక్షలు తెలియ జేశారు.

### పదవికి వన్నె తెస్తా: ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్


నాపై నమ్మకంతో నాకు అప్పగించిన ఒడా ఛైర్మన్ బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తూ పదవికి వన్నె తెస్తానని షేక్ రియాజ్ అన్నారు. ఒడా పరిధిలోని ప్రజాప్రతినిధులను కలుపుకొని పోతూ ఆయా ప్రాంతాల్లో అభివృద్ధికి బాటలు వేస్తానని పేర్కొన్నారు. నాకు ఈ పదవి రావడానికి సహాయ సహకారులు అందించిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మాణాత్మమైన ఆలోచనలతో ముందుకు వెళుతూ అభివృద్ధిలో ప్రత్యేక మార్క్ చూపుతామని షేక్ రియాజ్ తెలిపారు.

















# భద్రత లేని అసంఘటిత రంగాలలో కార్మికులు: సిఐటియూ




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఎలాంటి భద్రతా లేకుండా అసంఘటిత రంగంలో వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారని సీఐటీయు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు అన్నారు. స్తానిక సుందరయ్య భవన్‌లో జరిగిన సిఐటియు మండల 8వ మహాసభలో రెండవ రోజు నివేదికపై చర్చలు జరిగాయి. రంగాల వారి నాయకులు చర్చలో పాల్గొని, ఈ కాలంలో జరిగిన ఉద్యమాలపై సమీక్ష చేశారు. మహాసభ ముగింపు సంధర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో అసంఘటిత రంగంలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని, వారికి ఎటువంటి భద్రత సౌకర్యాలు లేక అభద్రతతో పనిచేస్తున్నారు. ప్రమాదాలు జరిగితే పట్టించుకునే నాధుడే లేడన్నారు. పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ లాంటి సౌకర్యాలు కూడా అమలు కావడం లేదని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు గత, ప్రస్తుత పాలకులు చంద్రన్న ,జగనన్న భీమా పేరుతో పక్కదారి మళ్లించారన్నారు. వెంటనే ఆ నిధులను వెల్ఫేర్ బోర్డులో జమచేసి కార్మికుల పెండింగ్ క్లైములు వెంటనే పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చాలీచాలని జీతాలతో స్కీం వర్కర్లు నానా యాతన పడుతున్నారని అన్నారు. అంగన్వాడిలకు రకరకాల యాపులు తెచ్చి ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లో పని చేయక నిత్యం మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కెర సీతారామరాజు, దాసరి చిన్నబాబు, షేక్ నాగూర్, కైలా అవినాష్, కావూరి శ్యామ్, ఎన్.శ్రీను కె.బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీలను పరిశీలించిన స్పెషలాఫీసర్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చింతపూడు పంచాయతీ కోమటిగుంట్ల గ్రామంలో జిల్లాపరిషత్ నిధుల నుండి ఇటీవల నిర్మించిన డ్రైనేజీ కాలువలను సోమవారం మండల ప్రత్యేకాధికారి కె.శ్రీని వాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ కాలువల నాణ్యతను ఉపయోగించే విధానం పరిశీలించిన అనంతరం గ్రామాల్లో మురుగునీరు నిల్వలు లేకుండా పారిశుధ్య నిర్వాహణ చేపట్టాలని డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని కాలువలు పరిశుభ్రంగా ఉండేలా అవసరమైనపుడు బ్లీచింగ్ చల్లించి శానిటేషన్ మీద ప్రజలకు అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ యంపీడిఓ రమణయ్య, కార్యదర్శి పాండు, సర్వేయర్, స్థానిక నాయకులు ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## దోమల నివారణకు ఫాగింగ్

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీ పరిధిలో డెంగ్యూ, విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా, గ్రామ సర్పంచ్ కుంతం అనూష ప్రసన్నరాజు ఆధ్వర్యంలో గ్రామంలో ఫాగింగ్ నిర్వహించడం జరిగింది. గ్రామ సెక్రెటరీ శివకుమార్ , ఇంచార్జ్ ఎంపీడీవో ఎలీషా బాబు , ఎస్ సి ఓ షేక్ షకీల్ , ఎంపీహెచ్ ఈవో నాగేశ్వరరావు , హెచ్ ఎస్ యు నరసింహారావు , ఎం పి హెచ్ ఎ షేక్ హసన్ జానీ, ఎమ్మెల్ హెచ్ పి రాజకృపానిధి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## చెరువులోకి పల్టీలు కొట్టిన కారు



కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభం చెరువులోకి ఓ కారు పల్టీలు కొట్టింది. సరదా కోసం చెరువు కట్టకు వచ్చిన యువకులు ఫోటోలు తీసుకుంటున్న క్రమంలో పొరపాటున కారు చెరువులోకి మూవ్ అయింది. దీంతో కారులో ఉన్న యువకుడు కారులో నుంచి దుమకడం జరిగింది. కారు హైదరాబాద్‌కు సంబందించినదని, ఓ ఫంక్షన్ వచ్చిన నిమిత్తం కంభం వచ్చి చెరువును దర్శించినడానికి వచ్చారని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం లోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానమునకు 9 మంది సభ్యులతో ధర్మకర్తల మండలి నియామక ఉత్తర్వులు శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు దేవాలయం ప్రాంగణంలో బాపట్ల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం గోపి ఆధ్వర్యంలో సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎండోరి లీలా నాగేంద్ర సాయి వెంకట కోటేశ్వర గుప్తా, కల్లూరి హరి కుమారి, అద్దేపల్లి ప్రభావతి, కత్తి నాగరాణి, గ్రంధి శ్రీనివాసరావు, ఇంటూరి నారాయణస్వామి, కర్రి వెంకట వరప్రసాద్, పోతార్లంక హేమలత, బాడుగల మాధవరావు ఎక్స్ సభ్యులుగా వేదాంతం కృష్ణమాచార్యలను ప్రమాణ స్వీకారం చేయించగా వీరందరూ కలిసి ఎండూరి సాయి గుప్తాను శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడటం జరిగిందని బాపట్ల డివిజన్ ఇన్స్పెక్టర్ గోపి తెలియపరచారని ఈ కార్యక్రమానికి ఆలయ అర్చక స్వాములు అభిమానులు ప్రజాప్రతినిధులు దేవస్థానం సిబ్బంది హాజరయ్యారని దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# దివ్యాంగుల కోసం వైసిపి పోరాటం: కొన




సూర్య ప్రతినిధి బాపట్ల: పెన్షన్ నిలుపుదల నోటీసులు అందిన దివ్యాంగులు ఆందోళన పడనవసరం లేదని మీకోసం వైఎస్సార్ సీపీ బలంగా పోరాటం చేస్తుందని కోన రఘుపతి అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మీకోసం పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ నందు సోమవారం బాపట్ల వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కోన రఘుపతి నిలుపుదల చేయనున్న దివ్యాంగుల పెన్షన్ పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఈ నెలకు యధావిధిగా అందిస్తామని మరల వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభిస్తామని అర్హులైన దివ్యాంగులకు కచ్చితంగా పెన్షన్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని కోన తెలిపారు. అనంతరం నిర్వహించిన పత్రిక సమావేశంలో కోన రఘుపతి మాట్లాడుతూ దివ్యాంగుల తరపున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్ళల్లో ఉన్న ఆందోళనని గ్రహించి అండగా నిలిచామన్నారు. ఓట్లు కోసం రూ. 6,000 రూ.10,000 అంటూ ఆశ పెట్టి సుమారుగా రాష్ట్రంలో ఆరు లక్షల మంది దివ్యాంగుల పెన్షన్ దారులు ఉండగా లక్ష మందికి పైగా నోటీసులు అం దించి వాళ్ళందర్నీ గందరగోళంలో నెట్టేసార న్నారు. పెన్షన్ తప్పించి మరే ఎటువంటి ఆధారం లేని వారి పాట్లు చూస్తే బాధ వేస్తుంది అన్నారు. పుట్టుకతోనే వైకల్యం ఉన్న వారి కూడా నోటీసులు అందించడం దారుణమన్నారు.

# స్వమిత్వ స్కీమ్-ఇంటి స్థలం ఆస్తి సర్వే



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్వమిత్వ స్కీమ్ అనేది,గ్రామాలలో ఇండ్ల స్థలాల మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథకమనీ మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారినీ ఎస్ వెంకటరమణ అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం సామాజిక–ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర–రంగ పథకంగా 2020 ఏప్రిల్ 24న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారన్నారు.ఆస్తి సర్వే కార్యక్రమం గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే,మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథకమని,ఇది సామాజిక –ఆర్థిక సాధికారతను,స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర–రంగ పథకంగా ప్రారంభించారన్నారు. 2021 నుండి 2025 వరకు దేశవ్యాప్తంగా 6.62 లక్షల గ్రామాలను ఈ పథకంలో సర్వే చేయనున్నారని.ఆస్తి డేటాను సేకరించేందుకు డ్రోన్ లతో సహా వివిధ సాంకేతికతను ఉపయోగించ నున్నారన్నారు. పథకం ప్రారంభ దశ 2020–21లో మహారాష్ట్ర,కర్ణాటక, హర్యానా,ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్,పంజాబ్, రాజస్థాన్‌లోని ఎంపిక చేసిన గ్రామాలలో అమలుచేయబడిందని,ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో ఈ పథకం అమలు జరుగుతున్న దన్నారు. నేడు భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామంలో సర్వే చేపట్టినట్టు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆదాయం

రేపల్లె, మేజర్‌న్యూస్: పెరటి కోళ్లను పెంచడం ద్వారా కుటుంబంలో ఆదాయ వనరులు పెరుగుతాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రేపల్లె మండల సమైక్య పరిధిలో గల స్వయం సహాయక సంఘ మహిళలకు కోళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని అందించాలి అనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారు ఈ పెరటి కోళ్ల పెంపకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనల మేరకు డ్వాక్రా మహిళా సంఘాలకి ఈ పెరటి కోళ్లను అందచేస్తున్నామని తెలిపారు.ఇందులో ప్రధానమైన ముఖ్య ఉద్దేశం ఏమంటే ఈ పెరటి కోళ్ల ద్వారా వచ్చేటటువంటి కోడిగుడ్ల ద్వారా ప్రతి ఒక్కరు కూడా పౌష్టికరమైనటువంటి ఆహారం తీసుకుని రక్తహీనత లేకుండా అందరూ ఆరోగ్యంగా ఉండాలి అనే ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ పెరటి కోళ్ల ద్వారా మహిళలు అదనపు ఆదాయాన్ని కూడా పొందే విధంగా ఏర్పాట్లు చేసుకోవడానికి కూడా అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇసుకపల్లి ప్రాదేశిక సహకార సంస్థ చైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు (బాపయ్య)మాజీ కౌన్సిలర్ గుర్రం మురహరిరావు,జి. వి. నాగేశ్వరరావు, మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మ తేజ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల రైతు సేవా కేంద్రం నందు ఉద్యాన శాఖ,అమ్మా ప్లాంటేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిహెచ్ అనురాధ, ఉద్యానశాధికారి విశాల్, అమ్మా ప్లాంటేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఈవో డాక్టర్ రంగనాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్కల ఎంపిక, సాగు విధానం గురించి వివరించారు.మొక్కలు నాటిన దగ్గర నుండి ఆయిల్ పామ్ గెలలు కొనుగోలు వరకు కంపెనీయే బాధ్యత తీసుకుంటుందని,పామ్ సాగు కొరకు అమ్మా ప్లాంటేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ వారికి కందుకూరు సబ్ డివిజన్ ఎంపిక చేయటం జరిగిందని, ప్రభుత్వం సాగుకి రాయితీ కింద హెక్టారుకు మొక్కల కొనుగోలు కొరకు 27599 రూపాయలు, మెయింటెన్స్,ఇంటర్ క్రాప్ కొరకు 5250 రూపాయలు మొదటి సంవత్సరం ఇస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కొని పామ్ సాగుకు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు స్వర్ణ, శైలజ, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏపిఎస్ఆర్టీసీ, ఆర్టీఓ స్పెషల్ డ్రైవ్

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి కంభం రూట్లో సోమవారం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి. జస్వంత్, కనిగిరి ఆర్టీసి డిపో మేనేజర్ సయానా బేగం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆటోలు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జస్వంత్ మాట్లాడుతూ ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సరైన పత్రాలు లేకుంటే వాహనాలకు భారీ జరిమానాలు విధిస్తామని అన్నారు. రహదారులపై తరచూ వాహనాల తనిఖీలు జరుగుతాయని ప్రయాణ సమయంలో వాహనదారులు దృపత్రాలను తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ, ఎపి ఎస్ఆర్టిసి అధికారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# బాపట్లను వెలనాడు జిల్లాగా ప్రకటించాలి: బెల్లంకొండ రమేష్‌చంద్ర



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా ని వెలనాడు జిల్లాగా మార్చు చేయుటకు కొన్ని బలమైన చారిత్రక సత్యాలను శాసన పరిశోధకులు రేపల్లె కళాశాల ప్రిన్సిపాల్ డా. బెల్లంకొండ రమేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జిల్లాల పునర్ విభజనలో భాగంగా గుంటూరు జిల్లాను 3 జిల్లాలుగా గత ప్రభుత్వం వారు విభజించారు. అప్పుడు గుంటూరు జిల్లాలో 18 మండలాలు, పలనాడు జిల్లాలో 28 మండలాలు, బాపట్ల జిల్లా లో 25 మండలాలుగా చేశారు .కొత్తగా ఏర్పడిన జిల్లాలు గుంటూరు తోపాటు, పలనాడు, బాపట్ల జిల్లాలుగా పేరుపెట్టారు, అయితే కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం వారు ప్రజలు నుంచి వచ్చిన వినతుల మేరకు జిల్లాల పేర్లు మార్పు చేసే ప్రయత్నంలో ఉన్నారు. బాపట్ల జిల్లాకు బాపట్ల ముఖ్య పట్టణం కనుక బాపట్ల జిల్లా అని పేరు పెట్టారు. మన బాపట్ల పట్టణం చరిత్రలో ఎప్పుడూ ఏ రాజ్యానికి రాజదాని గాలేదు. కాని శ్రీ భావనారాయణ స్వామివారి కోవెల 11వ శతాబ్దం నుండి నేటి వరకు ఎంతో జనాదరణ పొందింది. ఈ దేవాలయంలో 100 కు పైగా శాసనాలున్నాయి.'బాపట్ల మొదటి పేరు ప్రేంపల్లి, సంస్కత శాసనాలలో బ్రహ్మపల్లిగా పిలువబడి, భావనారాయణ స్వామివారి పేరు మీదుగా భావపురి' గా పిలిచారు. తరువాత భావపట్టణం అయింది. ఆ పిమ్మట భావపట్టు అయి, బాపట్టు గాను, బాపట్ల గాను పేరు మార్చుకొంటూ వచ్చి బ్రిటీష్ పాలనలో బాపట్లగా స్థిరపడింది. తంజావూరు, కంచి రాజధానులుగా పాలించిన చోళ ,చాళుక్య - చోళ రాజులకాలంలో దనదవోలు (చందోలు) రాజధానిగా 'వెలనాడు' చోడ రాజులు 200 సంవత్సరాల పాటు చోళ రాజుల సామంతులుగాను, ఆతరువాత స్వతంత్రంగా పాలన కావించారు. ఆమాట కొస్తే కాకతీయ గణపతి దేవ చక్రవర్తి కూడా గోదావరి నది దాటి రాజ్యన్ని విస్తరించలేదు. ఆంధ్ర దేశచరిత్రలో తూర్పు చాళుక్య రాజుల ప్రాంతమైన వేంగినాడు (పెదవేగి ,ఏలూరుజిల్లా) తోపాటు వెలనాడు కూడా ఎంతో ప్రాముఖ్యత పొందింది. శాసనాలలో వెలనాడు "ఉత్తమచోడ వెలనాడు గా పేర్కొనబడింది. నాటి వెలనాడు' లో నేటి బాపట్ల, పొన్నూరు, తెనాలి,రేపల్లె, కొల్లూరు, భట్టిప్రోలు, దివిసీమ తో కలిపి ఒక గొప్ప రాజ్యాన్ని వెలనాటి చోడ రాజులు పాలించారు. కాబట్టి ఈ ప్రాంతానికి వెలనాడు జిల్లా అని పేరు పెట్టడం సబబు అని చరిత్రకారునిగా నేను విశ్వసిస్తున్నాను. ఈ విషయంపై సమగ్ర విచారణ కావించి, నిర్ణయం తీసుకోగలరని విజ్ఞప్తి చేశారు.



## మట్టి వినాయకుడినే పూజిద్దాం

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తాటిబోయిన వెంకటేశ్వర్లు కుమారుడు వెంకటేశ్వర సీడ్స్ ప్రొప్రయిటర్ తాటిబోయిన వెంకట సుబ్బారావు వందకు పైగా మట్టి వినాయకుడి బొమ్మలను విద్యార్థినీ విద్యార్థులకు అందించారు. ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఈ విధంగా మట్టి బొమ్మలను అందించడం చాలా మంచి విషయమని, మట్టి బొమ్మలను పూజించడం వల్ల కాలుష్యానికి దూరంగా వుంటామని, మట్టి బొమ్మలను నీటిలో కలపడం వల్ల ఎటువంటి కలుషితం వుండదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## సహకార సంఘం నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ

అద్దంకి , మేజర్‌న్యూస్: నాగులపాడు సహకార సంఘం నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం సోమవారం జరిగింది. నంబూరిపాలెం లోని సహకార సంఘం కార్యాలయం వద్ద సోమవారం ఉదయం పది గంటలకు సహకార శాఖ ఉద్యోగిని జే. శ్రీదేవి ప్రమాణం చేయించారు. అనంతరం అధ్యక్షులు వెంకట్రామయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి సభ్యులు, ప్రజలు సహకరించాలన్నారు. రైతుల సహాయంతో ఎరువుల కొరత లేకుండా అందుబాటు లోఉంచుతామన్నారు. వార్షిక టర్నోవరు రూ.30కోట్లు కాగా బకాయిలు రూ. మూడు కోట్లు ఉన్నట్లు సీఈవో శివప్రసాదరావు వివరించారు. నూతన పాలకమండలి కమిటీ సభ్యులను పలువురు నేతలు అభినందించారు.





## సిపియస్ ఉద్యోగుల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట మండల సిపియస్ ఉద్యోగుల సంఘ నాయకుల ఆధ్వర్యంలో మండల విద్యాశాఖధికారులు నరెడ్ల మధుసూదనరెడ్డి, సి.ఏచ్.రమణారెడ్డి, మండల ఎంపీపీ ఓసూరరెడ్డి, యు.టి.ఎఫ్ మండల జిల్లా ఏపిటిఎఫ్ మండల జిల్లా నాయకులచే మండల రిసోర్స్ సెంటర్ నందు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఏపి సి.పి.ఎస్.ఇ.ఏ రాష్ట్ర నాయకులు బత్తిని ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన జరిగే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని సీ.పీ.స్ ఉద్యోగులే కాక ఓపిస్ ఉద్యోగులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కంభంలో రెచ్చిపోయిన దొంగలు





కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని షిరిడి సాయి నగర్ లో భాస్కర్ అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చొరబడ్డారు. కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్ళిన సమయంలో బీరువా పగలగొట్టి, అందులో ఉన్న 2 తులల బంగారం, 10 తులాల వెండి, రూ.15 వేల నగదును దొంగలు అపహరించారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని, దొంగల వేలి ముద్రలు సేకరించి, వారిని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

## చోడాయపాలెం, అడవులదీవి నూతన మండలాలగా చేయాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె తీర ప్రాంత ప్రజల సౌకర్యార్థం చోడాయపాలెం అడవులదీవి కేంద్రాలుగా నూతన మండలాలను ఏర్పాటు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రేపల్లె అసెంబ్లీ ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రే కోటయ్య లు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా కలెక్టర్ జి వెంకట మురళికి వినతి పత్రాన్ని అందించారు. రేపల్లె నిజాంపట్నం మండల ప్రజలు తీర ప్రాంతంలో నివసిస్తూ సరియైన రాక పోకలు సౌకర్యం లేక కూలి నాలి పనులు చేసుకొంటూ ప్రతి విషయంలోనూ మండల కేంద్రాలకు చేరుకొని వారి సమస్యలను నెరవేర్చుకొనుటకు ఆర్థిక పరంగా అనేక ఇబ్బందులకు గురియౌతున్నార న్నారు. సదరు తీర ప్రాంత గ్రామాల ప్రజల సౌకర్యార్థం రేపల్లె మండలం నుండి చోడాయపాలెం ను నిజాంపట్నం మండలం నుండి అడవులదీవి ని నూతన మండలములుగా ఏర్పాటు చేయుట న్యాయ యుక్త మైనదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా వికేంద్రీకరణ దృష్ట్యా జిల్లాలు రెవిన్యూ డివిజన్ లు మండలాలు గ్రామాల సరిహద్దులపై పరిపాలనను ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడానికి అధ్యయనం చేసి నివేదికను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘమును కమిటీగా నియమించి యున్నందున బాపట్ల జిల్లా యంత్రాంగం చోడాయపాలెం - అడవులదీవి నూతన మండలాల ఏర్పాటు అంశముపై సమగ్ర నివేదికను రూపొందించి మంత్రి మండలి ఉపసంఘం దృష్టికి తీసుకెళ్లి తీర ప్రాంత గ్రామాల ప్రజల అభీష్టాన్ని నెరవేర్చాలని కోరారు. స్పందించిన కలెక్టర్ అధికారులతో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి పులిపాటి హెబేలు పాల్గొన్నారు.

## ఎరువుల షాపులు తనిఖీ చేసిన అధికారులు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం లోని ఎరువుల షాపులను తహసిల్దార్ బి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారి వి నరేంద్రబాబు, హెడ్ కానిస్టేబుల్ నాగరాజులు సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పాస్ మిషన్ లో ఉన్నటువంటి స్టాకు, మరియు షాపులో ఉన్న స్టాకు ను సరిపోల్చినట్లు వారు వివరించారు. ఎరువుల బిల్లు పుస్తకాలను,స్టాక్ రిజిస్టర్లు,బోర్డును పరిశీలించారు. కొల్లూరు మండల తాసిల్దార్ బి వెంకటేశ్వర్లు డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎరువులను నిర్ణయించిన ధర కంటే అధికంగా అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఎవరైనా ఎరువులను ఉంచితే వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారుమండల వ్యవ సాయ శాఖ అధికారి మీ నరేంద్రబాబు మాట్లాడుతూ మండలంలోని రైతులకు అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచామని ఆయన తెలియజేశారు. మండలంలో ఎవరైనా యూరియా అక్రమంగా నిలువ ఉంచితే ఎన్ఫోర్స్మెంట్ టీంకు తెలియజేయవలసిందిగా ఆయన కోరారు. ఈ ఖరీఫ్ చేసిన అయ్యేవరకు ఎన్ఫోర్స్మెంట్ టీం పర్యవేక్షిస్తుందని ఆయన వివరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వీఆర్వో రామారావు, మండల వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఒంగోలు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె విజయ తెలియజేశారు.సోమవారం వేమూరు ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి కేసుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న మద్యం దుకాణాలపై కేసులు నమోదు చేయా లని అధికారులకు సూచించారు.గొలుసు దుకా ణాలు పెట్టిన వారిపై కేసులు నమోదు చేయా లని వివరించారు. అనంతరం మధ్య ఉంది కాండాలను పరిశీలించారు.ఆమెతోపాటు ఎక్సైజ్ సీఐ రవి,ఎస్ ఐ శ్రీరామ్ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



## స్వామిత్వ సర్వేతో కచ్చితమైన భూ రికార్డులు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగంజాం గ్రామపంచాయతీలో సోమవారం స్వామిత్వ సర్వే తీరును మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావు, ఎంపిడిఓ పూర్ణచంద్రరావు పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో సామాజిక-ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడానికి ప్రభుత్వం స్వామిత్వ సర్వేను ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.ప్రభాకరరావు, ఎంపిడిఓ పూర్ణచంద్రరావు, సెక్రటరీ అంజియ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## యూరియా అక్రమ నిల్వలపై 6(ఎ) కేసు నమోదు

నగరం, మేజర్‌న్యూస్: యూరియా కొరత నివారించేందుకు స్థానిక మండలంలోని ఎరువుల దుకాణాలను జిల్లా విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం సజ్జావారిపాలెంలోని కైలాష్ ఫెర్టిలైజర్స్ & జనరల్ స్టోర్స్‌లో ఎరువులు భౌతిక నిల్వలో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ-పాస్ మిషన్ ప్రకారం 191 బస్తాలు స్టాక్ ఉండగా, రూ.1,11,800/-లు విలువగల 86 బస్తాలు స్టాక్ నిల్వ ఉండి, వ్యత్యాసం 105 బస్తాలున్నందున 6(ఎ) కేసు నమోదు చేశారు. ప్రైవేటు డీలర్లు యూరియా అధిక ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా, అక్రమంగా నిల్వ వుంచినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రైతులు మూడు దఫాలకు సరిపడా ఒకేసారి యూరియా తీసుకుంటున్నట్లు గుర్తించామని, అలాంటప్పుడే యూరియా కొరత ఏర్పడుతుందని, ఏ నెలలో వేయాల్సిన మోతాదు ఆ నెలలోనే రైతులు కొనుగోలు చేయాలని వారు సూచించారు. తనిఖీలో గుంటూరు విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ కె. చంద్రశేఖర్, విజిలెన్స్ ఏఓ సిహెచ్ ఆదినారాయణ, స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పోరేట్ మయం వ్యవసాయం దూరం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: దేశప్రజలకు అన్నం పెట్టే రైతన్నలను వ్యవసాయానికి దూరం చేసేవిదంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్‌లకు భూములను కట్టబెట్టే విదంగా ఆవలం బిస్తున్నారని రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.జయంతిబాబు, పమిడి వెంకట్రా వులు తెలిపారు. సోమవారం మండలకేంద్రమైన నాగులుప్పలపాడులో రైతుసంఘం మండల 3వ సభ నిర్వహించారు. ఈ సందర్బంగా జయంతి బాబు, వెంకట్రావులు మాట్లాడుతూ పరిశ్రమల పేరుతో రాష్ట్రంలో వేలాది ఎకరాలు కార్పోరేట్‌లకు దారాదత్తం చేసారని విమర్శించారు. ఆభూముల్లో ఎక్కడ ఒక్క ఫ్యాక్టరీని స్థాపించిన దాఖలాలు




లేవన్నారు. ఆభూములను కార్పోరేట్ సంస్థలు బ్యాంకుల్లో తనఖా పెట్టి రణాలు పొంది వ్యాపారులు చేస్తున్నారన్నారు. తిరిగి వారికే ప్రభుత్వం వేలాది కోట్లు రుణమాఫీ చేస్తుందని విమర్శించారు. అదే రుణమాఫీ రైతులకు ఉన్న అన్ని అప్పులు ఒక్కసర్యా యం రద్దు చేసి వ్యవసాయాన్ని కాపాడాలని రైతుసంఘాలు కోరుతున్నప్పటికి ఆ వైపుగా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు గా టి.శ్రీకాంత్ రావెళ్ళ వెంకట్రావు, మెంబ ర్లుగా దాసరి ఆంజనేయులు, పి.హనుమం తరావు, పి.జనార్దన్, పాలపర్తి యోనా, చుం దూరి శ్రీరామ్మూర్తి , జట్టి హజరత్తయ్య, జె.సు బ్బారెడ్డి, కాకాని సుబ్బారావు, గడ్డం ఏలియ్య, గాదె నాగేశ్వరరావు, నార్నె చెంచయ్య, మారెళ్ళ వెంకట్రా వులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## బాపట్ల జిల్లాకు గోపాలకృష్ణ పేరు పెట్టాలంటూ వినతి

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాకు దగ్గర గోపాల కృష్ణయ్య పేరు పెట్టి.. చీరాల కేంద్రంగా ఏర్పాటు చేయాలని చీరాల అభివృద్ధి సాధన సమితి నాయకులు ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడుకు వినతి పత్రం అందజేశారు. చీరాల ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని.. ముఖ్యంగా విద్యా వైద్యం వ్యాపార రంగాలలో బాపట్ల ప్రాంతం కంటే మెరుగైన ప్రదేశంగా మారిందన్నారు. అయితే ఆనాడు పరిస్థితుల కారణంగా బాపట్ల కొంతమంది జిల్లాగా మార్చి చీరాలకు అన్యాయం చేశారని ఆరోపించారు. మళ్లీ ప్రభుత్వం జిల్లాల పునర విభజన కార్యక్రమం మొదలపెట్టిందని ఇప్పటికైనా చీరాల ప్రాంతానికి న్యాయం జరిగేలో చూడాలని కోరారు. కార్యక్రమంలో శీలం రవికుమార్, తాడివలస దేవరాజు, భగత్ సింగ్, హరిహరరావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన పాలసీ విధానాలపై ప్రత్యేక సమావేశం

చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన రెస్టారెంట్, బార్‌ల నిర్వాహకులకు సంబంధించిన నోటిఫికేషన్‌ను అనుసరించి చీరాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని, లిక్కర్ లైసెన్సీలు, రియల్ ఎస్టేట్, రిసార్ట్‌ల నిర్వాహకులు, బెల్లం అసోసియేషన్ సభ్యులతో, ఆసక్తి పరులతో సమావేశం నిర్వహించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, ఒంగోలు డిప్యూటి కమీషనర్ హేమంత నాగరాజు పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రెస్టారెంట్ బార్‌ల నూతన ప్రభుత్వ విధానాల ను అందరికి వివరించి, లాటరి పద్దతిలో ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలిపి ప్రతి ఒక్కరిని రెస్టారెంట్ బార్‌ల కొరకు అప్లికేషను వేయు దిశగా ప్రోత్సహించమన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

# ఘనంగా కృపావరం సంస్మరణ సభ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇటీవలే దివంగతురాలైన నరసం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి, విశ్రాంత స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి కత్తి కృపావరం సంస్మరణ సభ సోమవారం సాయంత్రం ఒంగోలులోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నరసం రాష్ట్ర గౌరవా ధ్యక్షురాలు తేళ్ళ అరుణ అధ్యక్షతన నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్య ంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షుడు శ్రీ నాగ భైరవ ఆదినారాయణ, తేళ్ల అరుణలు మాట్లాడుతూ ఆమెతో తనకున్న బాం ధవ్యం చెరిగిపోనిదని తాను వేసిన చాలా ముందడుగులలో ఆమె సహకారం ఎంతో ఉందని నరసం ఆమెను ఎప్పుడు మర్చిపోదని అన్నారు.డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడు తూ ప్రతి సాహిత్య కార్యక్రమంలో ఆమె పాత్ర



తప్పనిసరిగా ఉంటుందని ఆమె ఎంతో చేయూతనిచ్చేవారని ఏనాడూ తను ప్రచారం కోరుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమ ంలో నరసం కోశాధికారి బీరం అరుణ, మానే పల్లి సూర్యకుమారి, వి. ఝాన్సీ దుర్గ, కుర్ర ప్రసాద్ బాబు, మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ యూవి రత్నం, మిడసల మల్లికార్జున రావు ధర్మాశి చిరంజీవి, పిన్ని వెంకటేశ్వర్లు, కృపా వరం భర్త విజయ్ కుమార్, సోదరుడు కత్తి కళ్యాణ్, మేనల్లుడు వీరాస్వామి తదితరులు పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఉద్యోగాల కల్పనకు నమోదు చేసికోవాలి

**- ఎంపిడివో శ్రీనివాసరావు**



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కౌశలం (వర్క్ ఫ్రం హోమ్) సర్వేలో భాగంగా మండలంలో 3122 మంది నిరుద్యోగులుండగా 801 మంది మాత్రమే ఉద్యోగాలకు నమోదు చేసికున్నారని, మిగిలిన వారు సెప్టెంబర్ 15వ తేదీలోపు తమ పేర్లను ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో నమోదు చేసికోవాలన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియెట్, డిప్లొమా నుంచి పీజీ వరకు విద్యార్హతలున్న వారు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబరుతో నమోదు చేసికోవాలని కోరారు.



## సూర్య ప్రకాష్‌కు వినుకొండ అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని నిరూపించిన పేద విద్యార్థి, పేదరికం శాపం కాకూడదని మహాత్మా గాంధీ ఉపాధి పథకం రోజువారి దినసరి కూలి, జాబ్ కార్డ్ నెంబర్..ఎపి-07-013-007-006/012312 గల కార్డుతో ఉపాధి హామీ పనులకు వెళుతూ ఆత్మగౌరవంతో జీవిస్తూ, అనారోగ్యంతో తండ్రి మరణించినా, వృద్ధాప్యంలో ఉన్న తల్లిని పోషించుకుంటూ మరోవైపు రాత్రింబవళ్లు చదువుతూ లక్ష్యం సాధించేంతవరకు విశ్రమించక, లక్ష్యం వైపు పయనించి ప్రభుత్వ డీఎస్సీ సెలక్షన్‌లో 78.32679 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేసిన గుంటూరు జిల్లా తాడికొండ నివాసి కలిసేటి సూర్య ప్రకాష్, ప్రభుత్వం ప్రకటించిన ఫైనల్ లిస్టులో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎన్నిక కావడం, ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన సూర్య ప్రకాష్ సర్టిఫికెట్లు పరిశీలించి,అటెస్టేషన్ చేసి, ప్రత్యేక అభినందనలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ఈ కార్యక్రమంలో నంబూరు రత్న కిషోర్, మాతంగి సియోను కుమారి, మాణిక్యం, కమల, సునీత, పవిత్ర, నంబూరు బుద్ధా,హోటల్ రంగ నిపుణుడు బుల్లా సుధీర్, స్థానిక సంఘ సేవకురాలు సుభాషిణి తదితరులు పాల్గొని ఘనంగా అభినందనలు తెలిపారు.

## పేస్‌లో ముగిసిన వర్క్‌షాప్

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో న్యూరల్ నెట్వర్క్ జనరేటర్ కోసం ఎ.ఐ - ఏం.ఎల్ అల్గోరిథం లను ఉపయోగించి సెమీకండక్టర్ డిజైన్ ఎమర్జింగ్ రీసెర్చ్ ఏరియాపై మూడు రోజుల(21-08-2025 నుండి 23-08-2025 వరకు) వర్క్‌షాప్ సోమవారం ముగిసింది. ఈ వర్క్‌షాప్ను ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించింది. ఇది అటల్ వాణి ప్రారంభ కార్యక్రమం కింద అఖిల భారతి విద్య సాంకేతిక విద్య మండలి (ఏఐసిటి) ద్వారా పర్యవేక్షించబడింది. రిసోర్స్ పర్సన్‌గా వివిధ కళాశాలల నుండి రీసెర్చ్ అనుభవం కలిగిన ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్ ఐఈఈఈ సీనియర్ మెంబెర్స్ విచ్చేసి పరిశ్రమలు ఈ నూతన ఆవిష్కరణలను ఎలా అన్వయించుకుంటు న్నాయో, వాటి వృద్ధిని ఎలా ప్రోత్సహిస్తున్నాయో కేస్ స్టడీస్లతో బాటుగా తెలియ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కాలేజీ సెక్రటరీ, కరెస్పాండెంట్ డా.మద్దిశెట్టి శ్రీధర్ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనే పేస్ ఇంజనీరింగ్ కళాశాల సిబ్బందులు, ఇతర కళాశాల సిబ్బందులు మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు సెమీకండక్టర్ చిప్ డిజైన్‌లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ అల్గోరిథంలను సమీకరించి, న్యూరల్ నెట్వర్క్ అప్లికేషన్స్‌లో ఉపయోగించే సమగ్ర జ్ఞానం,



ప్రాక్టికల్ అనుభవం అందించబడింది అని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ జీవికే మూర్తి, డీన్ అకాడ మిక్స్ సీవీ సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ రూపా అక్కేష్, వర్క్‌షాప్ కోఆర్డినేటర్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.అప్పారావు, కో - కోఆర్డినేటర్ డా.జీఎర్ర్ తదితరులు పాల్గొని ఈ వర్క్‌షాప్ పరిశ్రమ, పరిశోధన సంస్థల మధ్య సహకా రాన్ని పెంచగలదని, సెమీకండక్టర్, ఏఐ రంగాలలో నూతన ఆవిష్కరణలకు దారితీస్తుంది అని ప్రోత్సహించారు.





## త్వరితగతిన సమస్యలు పరిష్కారం

కర్లపాలెం, మేజర్ న్యూస్:ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు తహశీల్దార్ షాకిర్ పాషా అన్నారు. కర్లపాలెం మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. టెక్నికల్ సమస్య వల్ల రిజిస్ట్రేషన్ ఆగిపోయిందని ఒక అర్జీ వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ షాకిర్ పాషా మాట్లాడారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ జనంపూడి శ్రీనివాసరావు, మండల విద్యా శాఖాధికారి మనోరంజని,సర్వేయర్ శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మేరుగతో కరణం వెంకటేష్ భేటీ

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుగ నాగార్జునతో చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ భేటీ అయ్యారు. సోమవారం సంతనూతలపాడు లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసి చీరాల నియోజకవర్గంలో నెలకొని వున్న సమస్యలపై ఆయన దృష్టికి అనంతరం పార్టీ తరపున చీరాల చేపట్టవలసిన కార్యక్రమాల గురించి జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున కరణం వెంకటేష్ వివరించారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## వధూవరులను ఆశీర్వదించిన జనసేన నాయకులు

బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలో ని కాపు కళ్యాణ మండపంలో పెద్ది నాగకుమార్ గౌతమి ల వివాహ రిసెప్షన్ లో బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, తూర్పుసత్రం చైర్మన్ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, మాద శ్రీనివాసరావు, పెద్ది హరి, కారుమూరి అంజనేష్, పసుపులేటి మహేశ్, ఉమ్మారెడ్డి వెంకటేష్, బీసాబాతిని రాజశేఖర్, గద్దం బద్రీనాథ్, గరిగంటి వాసు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## క్యాస్ట్ రీవెరిఫికేషన్‌కు సహకరించాలి: తహసీల్దార్



చీమకుర్తి, మేజరన్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అదేశముల మేరకు చేపట్టిన 'కుల ధృవీకరణ పత్రం రీవెరిఫికేషన్'లో భాగంగా చీమకుర్తి మండలం లో సుమారు 14939 మంది ఓసి, బీసీ, ఎస్సీ ఎస్టీలకు సంబందించిన కుల విచారణ పూర్తి చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ వారు ఆదేశించారు. సదరు ఆదేశముల మేరకు చీమకుర్తి పట్టణ, మండల పరిధిలో గల ప్రజలు కుల దృవీకరణ పత్రముల విషయమై మండలములోని అందరు గ్రామ రెవిన్యూ అధికారులు మరియు గ్రామ రెవిన్యూ సహాయకులతో కల్సి గ్రామములలోని ఇండ్లకు వెళ్ళి విచారణ చేయడం జరుగుచున్నది. విచారణ సమయములో గ్రామ ప్రజలు వారి యొక్క పూర్తి వివరాలు, ఆదార్‌కార్డు నకలు, ఇది వరకు ప్రభుత్వము వారు జారీ చేసియున్న కుల ధ్రువీకరణ పత్రముల జెరాక్స్ కాపీలను అందజేయాలన్నారు. కొంతమంది గ్రామ ప్రజలకు అవగాహన లేనందున విచారణకు సహకరించుట లేదని తెలిస్తుంది. ఒక్కసారి విచారణ పూర్తి అయి గ్రామ ప్రజల వివరాలు ఆన్ లైన్ నందు సక్రమంగా నమోదు అయినయెడల మీరు మీసేవ, గ్రామ సచివాలయాలకు వెళ్ళే అవసరం లేకుండా వాట్సాఫ్ గవర్నర్స్ ద్వారా సెల్ ఫోన్‌లో సర్టిఫికేట్‌లు పొందే అవకాశం ఉన్నందున చీమకుర్తి అర్బన్ మరియు మండల పరిధిలో గల ప్రజలు గ్రామ రెవిన్యూ అధికారులకు సహకరించి వారు అడిగిన సమాచారమును ఇవ్వవలసినదిగా మండల ప్రజలందరికీ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## పేద భార్యాభర్తల దీనగాథ



దర్శి, మేజర్‌న్యూస్: నర్సరావు పేటకు చెందిన వైకుంఠ శ్రీను, లక్ష్మి దంపతులు కూలిపని చేసుకుంటూ జీవనం సాగించే వారు. రోజువారీ కష్టాల్లోనే వారి జీవితం గడిచిపోతు ండగా, ఒక దుర్ఘటన వారి బతుకును చీకటిలోకి నెట్టేసింది. ఒకసారి పాత ఇల్లు కూల్చే పనిలో ఉన్నప్పుడు హఠాత్తుగా ఇనుపరాడ్ లక్ష్మిపై పడింది. ఆ ప్రమాదంతో ఆమె తిరిగి లేచి నడవలేని స్థితికి చేరింది. భార్యను ఒంటరిగా వదిలేయలేని వైకుంఠ శ్రీను, ఆమెను చిన్నపిల్లలా భుజాలపై మోసుకుంటూ దర్శిలో బిక్షాటన చేస్తూ కనిపిస్తున్నారు. భార్య భారం కాదు, తన జీవన భాగస్వామి అనే భావంతో, అనురాగంతో, అంకితభావంతో ఆమెను మోసుకుంటూ సాగుతున్న ఈ భర్త ప్రేమకు మనమందరం హాట్సఫ్ చెప్పాలి. సమాజం నుండి సహాయం అందితే ఈ దంపతుల జీవనయాత్ర కాస్త వెలుగులో నడిచే అవకాశం ఉంటుంది.

## నాగార్పమ్మ పుట్టకు ప్రత్యేక పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో ఎలికా, దుగ్గని కుటుంబీకుల ఇంటిదేవత నాగార్పమ్మతల్లి వార్షిక ఉత్సవ పూజల సందర్భంగా సోమవారం ఉదయం నాగార్పమ్మతల్లి పుట్టవద్ద భక్తులు భారీసంఖ్యలో పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా ఉదయం నాగార్పమ్మ దేవస్థానం నుండి మహిళలు పొంగళ్ళు నెత్తిన పెట్టుకొని వాయిద్యాల మధ్య కోలాహలంగా సమీపంలోని నాగార్పమ్మపుట్ట వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం పుట్టవద్ద పొంగళ్ళు పెట్టి నాగార్పమ్మపుట్టకు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పుట్టను పూలమాలలు వివిధ రకాల పూలతో అలంకరణ చేసి పుట్టకు పాలు,నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా శుక్రవారం అర్ధరాత్రి వరకు చిన్నారుల కోలాటం ప్రదర్శన నిర్వహించి అనంతరం నాగార్పమ్మకు జలది ఉత్సవం వైభవంగా నిర్వహించారు. నాగార్పమ్మ ఉత్సవాల సందర్భంగా సోమవారం మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించగా పరిసర గ్రామాల నుండి వందలాది మంది పాల్గొన్నారు. నాగార్పమ్మ పూజల సందర్భంగా దేవస్థానం పరిసరాలు భక్తజనసందడి నెలకొన్నది.

## పాపను హింసించిన కేసులో
# ముద్దాయికి రెండేళ్లు జైలుశిక్ష

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మూడు సంవత్సరాల పాపని హింసించిన కేసులోని ఎ1 నిందితునికి 2 సంవత్సరాల జైలు, రూ.10వేలు ఒంగోలు స్పెషల్ జెఎఫ్‌సియం ఎక్సైజ్ కోర్ట్ వారు జరిమానా విధించారు. నిందితులకు శిక్ష పడటంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. నాగులుప్పలపాడు మండలంలోని మాచవరం గ్రామానికి చెందిన భూపతి సుధీర్ ఆంజనేయులు 32 సంవత్సరాలు అను అతను అదే గ్రామానికి చెందిన చంద్రావతి అను ఆమెతో సన్నిహిత సంబంధం పెట్టుకొని ఆమె పాప జయాస్ ఏంజెల్ మూడు సంవత్సరాలు అను అమ్మాయి అడ్డుగా ఉందని నిరంతరం కొట్టుతూ చిత్రహింసలకి గురి చేయడంతో శిశు సంరక్షణ శాఖ అధికారి పురుషోత్తమ రావు ఫిర్యాదు మేరకు సదురు విషయం గురించి నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ నందు క్రైం.నెం.73/2021 యు/ఎస్ 324, ఆర్/డబ్ల్యు 34 ఐసిపి 75జెజె యాక్ట్ ప్రకారం అప్పటి స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ పాండురంగరావు (హెచ్‌సి158) కేసు నమోదు చేయగా అప్పటి నాగులుప్పలపాడు ఎస్సై శశికుమార్ అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేపట్టి నిందితుడిపై ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేశారు. అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రావన్ కుమార్ ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్‌లో సమయానుసారం హాజరు పరుస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాల తో నిందితుడుపై నేరనిరూపణ చేసినందున సోమవారం స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఒంగోలు కోమలి వల్లీ ఎ1 నిందితునికి 2 సంవత్సరాల జైలు, రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్‌లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితులకు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రస్తుత నాగులుప్పలపాడు ఎస్సై షేక్ రజియా సుల్తానా బేగం, ఎన్‌జిపాడు కోర్టు కానిస్టేబుల్ డిఎల్ నారాయణ(సిపి- 3650), ఎస్.హరికృష్ణ (పిసి-2499)లను ప్రకాశంజిల్లాఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా భినందించారు.

## వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో కోల్డ్ స్టోరేజ్ వద్ద సోమవారం తెల్లవారుజామున వాకింగ్ చేస్తున్న చికెన్ షాప్ నిర్వాహకుడు జెండా బాబును వెనక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొనీ గాయాల పాల య్యారు. వెంటనే గమనించిన స్థానికులు ఆంబులెన్స్‌కి సమాచారం అందించగా గాయపడిన వ్యక్తిని ఒంగోలులోని హాస్పిటల్‌కు తరలించి వైద్య సేవలు అందించారు.



## జిల్లా మొదటి ర్యాంక్ అభ్యర్థిని
# గాలి లావణ్యకు అభినందనలు

కనిగిరి, మేజర్‌న్యూస్: డీఎస్సీ 2025లో ఎస్జీటీ జిల్లా మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా కనిగిరి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గాలి లావణ్య అభినందన సభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ తల్లిదండ్రులను చిన్నతనంలోనే కోల్పోయి అమ్మమ్మ దగ్గర పెరిగిన లావణ్య, చదువుకు పేదరికం అడ్డు కాదని పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చు అని రుజువు చేసిన ఆమె కృషిని వక్తలు అభినందించారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాణించాలని, ఇంకనూ భవిష్యత్తులో అనేక పోటీ పరీక్షలలో మంచి నైపుణ్యం సాధించాలని ఆకాక్షించారు. లావణ్య మాట్లాడుతూ ఇప్పటివరకు తాను ఒంటరి దానిని అనుకున్నానని, ఈ అభినందన కార్యక్రమం చూసిన తర్వాత ఒక పెద్ద కుటుంబంలోకి వచ్చాను అన్న భావన కలిగిందన్నారు. తాను సంపాదించిన విజ్ఞానాన్ని పేద విద్యార్థులకు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి పీవీ శేషయ్య అధ్యక్షత వహించగా వక్తలు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, ఉపాధ్యాయులు ఏ.శివకాశయ్య, ముప్పూరు మాలకొండ రావు, పొట్టేళ్ల మాలకొండయ్య, గోరిగే లక్ష్మీనారాయణ, బొప్పరాజు సుబ్బారావు, పట్నం నరసింహారావు, గాలి భోగేశ్వరరావు, డాక్టర్ నంబుల మాల్యాద్రి, ప్రజాసంఘాల నాయకులు సిహెచ్ చిన్న కాశయ్య, గౌడ్, బాబు చింతలపూడి తిరుపాలు, గొరిగే మాలకొండరావు, గాలి ఏడుకొండలు, గాలి నాగేశ్వరరావు, ప్రసాదు, మాధవ, ఈర్ల విజయకుమార్ పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాల్లో లలిత్‌సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్‌సి కాలనిలో పలు వివాహ శుభ కార్యక్రమాలలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. దర్శి పట్టణంలోని ఎస్.సి కాలనిలో పలు శుభ కార్యక్రమాలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తెలిపారు. ఆ కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన ఇత్తడి లుదియా సాల్మన్ కుటుంబాలను డాక్టర్ లలిత్ సాగర్ పరామర్శించారు. జముకులదిన్నె గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమంలో డాక్టర్ సాగర్ పాల్గొన్నారు. వరుడు సాయికిరణ్ కు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, కౌన్సిలర్ ఇత్తడి సునీత - దినకర్, అనిల్, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, నియోజకవర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు ఉన్నారు.

## పోక్సో కేసు జాప్యంపై కలెక్టరేట్
## 'మీకోసం'లో బీసీ నేతల ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఫిజికల్ డైరెక్టర్ హజరతయ్యను కేవలం సస్పెండ్ మాత్రమే చేశారని, సింగరాయకొండ ఎస్సై ఫోక్సో కంప్లైంట్ తీసుకోలేదని, హజరత్తయ్యను అరెస్టు చేయించాలని బీసీ నాయకులు పొటికలపూడి జయరాం, బంక చిరంజీవిలు సోమవారం ప్రకాశం భవనంలో మీకోసంలో ఫిర్యాదు చేశారు. ముందుగా డీఈఓ కిరణ్ కుమారును కలిసి, హజరత్తయ్యపై పోక్సో కేసు నమోదు, అరెస్టు గురించి మాట్లాడారు. పని ఒత్తిడిలో ఉన్నామని, సమయం కుదిరినపుడు కంప్లైంట్ చేయిస్తానని డీఈఓ హామీ ఇచ్చారు. ఆ మాటేదో, తన ఫిర్యాదుపై ఆఫీసర్ రిమార్క్స్ కాలంలో మీ మాటగా రాయాలని జయరామ్ అన్నారు. దీంతో డీఈఓ కిరణ్ కుమార్ బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొటికలపూడి జయరాం ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించిన ఫ్రీఆడిట్ ఫారం, రిమార్క్స్ కాలంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్తయ్యపై ఒకటి రెండు రోజుల్లో పోలీసులకు ఫిర్యాదు చేయిస్తానని పేర్కొన్నారు. కలెక్టర్ తమీం అన్సారియా గ్రీవెన్స్ నుంచి వెళ్లిపోవడంతో జయరామ్ చిరంజీవిలు మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ పార్థసారధికి తమ ఫిర్యాదుతో పాటు డీఈఓ ఎండార్స్మెంట్ ఇచ్చారు.

## జిల్లా పోలీసు 'మీకోసం'లో 80 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వమించిన మీకోసం కార్యక్రమానికి 80 ఫిర్యాదారులు వచ్చాయి. అర్జీదారులతో ఎస్పీ ఏఆర్ దామోదర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదుల గురించి పోలీస్ అధికారులుకు విన్నవించుకున్నారు. ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు సత్వరం న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్,జాబ్ ఫ్రాడ్, ఎక్కువ భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాల్సిందే

**తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పునరాలోచన చేయాలి**

**మీడియాతో నేషనల్ ప్రిడెంట్ ఫర్ రాక్స్ అండ్ మాలహానాడు డాక్టర్ రత్నాకర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పునరాలోచన చేయాలని నేషనల్ ప్రిడెంట్ ఫర్ రాక్స్ అండ్ మాలహావాడు డా. రత్నాకర్ కోరారు. సోమవారం నగరంలోని ఎంసిఏ భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పలు విషయాలు మాట్లాడారు. రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గంపై తెలుగు రాష్ట్రాల్లో కత్తిగట్టాయని పేర్కొన్నారు. దళితులతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అంశంపై వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణలో వారి స్టాండ్ ఎందో చెప్పాలని డిమాండ్ చేశారు. కులాన్ని మతాన్ని రెచ్చగొట్టి ఈ దేశాన్ని విభజించి, దేశాన్ని అమ్ముకునే పనిలో మోడీ పడ్డారని విమర్శించారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాల సామాజిక వర్గంపై సాధిస్తున్న కక్ష సాధింపు విషయంలో ఇకనైనా పునరాలోచన చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని వెనక్కి తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎస్సీ వర్గీకరణ టెంపరరీ మాత్రమే, శాంతియుత నిరంతర పోరాటం, పార్లమెంట్లో అమెండ్మెంట్ చేసేవరకు, ఇప్పుడు ఇచ్చిన ఏడుగురు జడ్జిల తీర్పును 11 జడ్జిల, అంతకన్నా ఎక్కువ జడ్జిలతో ఈ తీర్పును పునః సమీక్షించేంత వరకు ఈ నిరంతర శాంతియుత పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చప్పిడి రవిశంకర్, బొలిమి వినోద్‌కుమార్, షేక్ జిలాని, టి. సుబ్బారావు, నెల్లి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ ఫలితాల్లో శ్రీవికాస్ ర్యాంకుల పంట

**రాష్ట్ర స్థాయిలో రెండు, జిల్లా మొదటి ర్యాంకులు సొంతం, ముగ్గురికి ఉద్యోగాలు**

**విద్యార్థులను అభినందించిన కోచింగ్ సెంటర్ యాజమాన్యం**








ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో శ్రీవికాస్ కోచింగ్ సెంటర్ రాష్ట్ర, జిల్లా స్థాయిలో ర్యాంకులు సొంతం చేసుకుంది. కోచింగ్ సెంటర్ విద్యార్థిని అంజనికి స్టేట్ 2వర్యాంకు, జిల్లా మొదటి ర్యాంకుతో పాటు 3ఉద్యోగాలు సాధించారు. ఆయా విద్యార్థులను వికాస్‌కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కె.మోహనరావు, డైరెక్టర్ పి.వీరయ్యలు అభినందించారు. కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందిన జే. అంజనికి ఎస్.ఏ మ్యాథ్స్ విభాగంలో 93.013 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకు, స్టేట్ 2వ రాజ్యాంకు సాధించినది వీటితో పాటు టిజీటి -80.318 మార్కులతో జోన్ -3లో రెండవ ర్యాంకు స్టేట్ 9వ ర్యాంకును మ్యాథ్స్ విభాగంలో, జిజీటి -76 మార్కులతో జోన్ - 3లో 4వ ర్యాంకు స్టేట్ 6వ ర్యాంకును సాధించింది. మొత్తం3 ఉద్యోగాలకు ఎంపిక కాబడిన 1. అంజనిని అభినందనలు తెలిపారు. 1.అంజని తండ్రి జంద్యాల శ్రీనివాసరావు, తల్లి శిరీషా లు ప్రభుత్వ ఉపాధ్యాయులేగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలియజేశారు. ఇదే కోచింగ్ సెంటర్ శిక్షణ పొందిన ఐ. మౌనిక ఎస్‌జీటి విభాగంలో (89.8) మార్కులతో జిల్లా స్థాయిలో 11వ ర్యాంకును, 0. సాత్విక సమంత ఎస్‌ఏ బయాలజీ విభాగంలో (83.67) మార్కులతో జిల్లా స్థాయిలో 5వ ర్యాంకును, జీ. అరణ ప్రసాద్ ఎస్‌ఏ మ్యాథ్స్ విభాగంలో (83.77) మార్కులతో జిల్లాస్థాయిలో 10వ ర్యాంకును, పి.పావని ఎస్‌జీటి విభాగంలో (88,90) మార్కులతో జిల్లా స్థాయిలో 21వ ర్యాంకును, డి. ప్రభావతి, ఎస్.ఏ బయాలజీ విభాగంలో 22వ ర్యాంకును, ఏ. దేవ సహాయం ఎస్.ఏ ఇంగ్లీషు విభాగంలో (78.57) మార్కులతో 23వ ర్యాంకును, ఈ. మేరీరాణి ఎస్‌జీటి విభాగంలో (88.7) మార్కులతో 27వ ర్యాంకును, జీ. నరసింహారావు ఎస్‌ఏ మ్యాథ్స్ విభాగంలో (76.06) మార్కులతో జిల్లా స్థాయిలో 57వ ర్యాంకును కైవసం చేసుకొన్నట్లు శ్రీవికాస్ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కె. మోహనరావు, డైరెక్టర్ పి. వీరయ్యలు తెలియజేసారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించి ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను అభినందించారు.

## ఇరిగేషన్ కార్యాలయంలో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం'

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రకాశం భవనంలోని ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలు, డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డివిజన్ ఉద్యోగులు రమణారావు, శ్రీనివాసులు, పోచమ్మ, లక్ష్మీ, ఆదిరెడ్డి, భూషమ్మ వెంకటేశ్వరరావు, కృష్ణారావు, యేసు రత్నం, శ్రీనివాసులు, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## దేవదాస్ కుటుంబానికి నగదు అందజేత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం వి.ఆర్.నగర్ ప్రాంతానికి చెందిన బండారు దేవదాస్ శనివారం నంద్యాల సమీపంలో కారుఢీకొని మృతిచెందిన సంఘటన జరిగినది. విషయం తెలిసిన మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, మేకల బాలు, పలువురు నాయకులు సోమవారం దేవదాస్ నివాసానికి కుటుంబ సభ్యులను పరమార్శించి ధైర్యంగా ఉండాలని మంచివ్యక్తిని కోల్పోవడం బాధాకరమని అండగా తామంతా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా మృతుడు దేవదాస్ కూతుళ్లు ఇద్దరికి ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు రూ.20వేలు, జిల్లా వైసిపి టియుసి మాజీ అధ్యక్షుడు మేకల బాలు రూ.20వేలు నగదు అందజేసి ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, నాయకులు మేకలబాలు, ఎంపిటిసిలు ముదుమాల నారాయణరెడ్డి, జె.తిరుపాలు, నాయకులు బొట్లా చిరంజీవి (సర్పంచ్), పులిమి ఆది నారాయణ, ఇర్ల వీరాంజనేయులు, పెరుగు సుబ్బరామయ్య, ఐ.వెంకటేశ్వర్లు, స్థానికులు ఉన్నారు.



## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం సహకారంతో సోమవారం గ్రో ఆర్గనైజేషన్ సిసి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఐఇసి క్యాంపెయిన్ కార్యక్రమం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు ఒంగోలు మండలం ,ఉలిచి గ్రామంలో హైస్కూల్ ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ మేనేజర్ షేక్ పీరు బాషా మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపించదుతూ హెచ్ఐవి లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలాగా కలిసి జీవించాలో హెచ్ఐవి/ ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధము గురించి, సుఖ వ్యాధులు, చికిత్స గురించి హెచ్ఐవి యాక్ట్ 2017 ,ఏఆర్టి మందులు, ఏపిఎస్ఎసిఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలుపుతూ మీ ద్వారా తెలియని వారికి తెలియపరచడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ కోటేశ్వరరావు, స్కూల్ టీచర్ మాధవరావు, గ్రో స్టాఫ్ పద్మ ఫిలోమైనా, ఆర్.భవాని విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తరువాత 104 సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, ఏఎన్‌యం, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## పొగాకు కొనుగోళ్లలో సమతుల్యం పాటించాలి

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పొగాకు కొనుగోళ్లలో సమతుల్యం పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. జిల్లాలో పొగాకు కొనుగోళ్లపై బోర్డు రీజనల్ మేనేజర్ ఎస్.రామారావు, ఐటిసి మార్కెటింగ్ మేనేజర్ రాజుదొరైలతో సోమవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా చర్చించారు. కొనుగోళ్లకు సంబంధించి పొగాకు కంపెనీలు ఇచ్చిన ముందస్తు రిక్వైర్మెంట్స్, జిల్లాలో పొగాకు ఉత్పత్తి, ఇప్పటివరకు కొనుగోలు, బ్యాలెన్స్ వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. లో గ్రేడు పొగాకును ఎక్కువగా తిరస్కరిస్తున్నట్లు (నోబిడ్) వార్తలు వస్తున్నాయని, అన్ని రకాల ఉత్పత్తులను కంపెనీలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ దిశగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఐటిసి మార్కెటింగ్ మేనేజరుకు చెప్పారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు హైస్కూల్లో పాఠశాలల విద్యార్థులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్, డ్రగ్స్ అవి తీసుకుంటే జరిగే పరిణామాలు, నివారణ, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు నియంత్రణ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు రూరల్ సిఐ యన్.శ్రీకాంత్ బాబు, నాగులుప్పలపాడు ఎస్ఐ రజియా సుల్తానా లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగుండూరు గ్రామంలో గల ఆక్స్ఫర్డ్, ఆర్.వి.వి., సరస్వతి హైస్కూల్ టీచర్లు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, ఉప్పుగుండూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల, ఆక్స్ఫర్డ్ స్కూల్, ఆర్.వి.వి స్కూల్, సరస్వతి స్కూల్, ప్రభుత్వ పాఠశాల లకు చెందిన సుమారు 1000 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, మద్యం మొదలైన మత్తు పదార్థాలు జోలికి వెళ్లి వారి జీవితాలు నాశనం చేసుకోవద్దు అని తెలియజేసినారు. ఈమధ్య జరుగుతున్న వివిధ రకాలైన సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏదైనా సైబర్ నేరం జరిగిందని తెలిసిన వెంటనే 1930కి ఫోన్ చేయమని తెలియజేశారు. ట్రాఫిక్‌లో ద్విచక్ర వాహనం మీద వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలు భారిన పడితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులుకి తెలియజేయాలని, పిల్లల మీద అత్యాచారాలు చేస్తే కఠినంగా చర్యలు తీసుకొన బడతాయన్నారు. అనంతరం సైబర్ నేరాలు మీద అవగాహన కలిగిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.